విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత

టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, నవంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన తేదేపా విస్తృస్థాయి సమావేశంలో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అదేవిధంగా తేదేపా ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రత్యేకంగా ఇదేం కర్మ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా జిల్లా తేదేపా నాయకులతో కలిసి మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు.

బోయకొండపైకి రోప్‌వే ఏర్పాటు చర్యలు చెరువులో బోటింగ్‌కు సన్నాహాలు

బోయకొండ(చౌడేపల్లి), నవంబర్ 19 ప్రభాతవార్త: శక్తిక్షేత్రం బోయకొండ అభివృద్ధి దిశలో ఉరకలేస్తోంది. ఈమేరకు శనివారం ఎపి టూరిజం ఎండి కన్నబాబు క్షేత్రాన్ని సందర్శించి, మాస్టర్‌ప్లాన్‌పై చర్చించారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఆదేశాల మేరకు బోయకొండ గంగమ్మ శక్తిక్షేత్రంలో ఎపి టూరిజంశాఖ ద్వారా మరిన్ని పనులు చేపడుతున్నామని కన్నబాబు తెలిపారు. కొండ కింద నుంచి పైన వున్న అమ్మవారి పుష్కరిణి వరకు రోప్‌వే, గంగాపురంలోని కసిమిరెడ్డి, నడిమిచెరువులను అనుసంధానం చేసి భక్తులను అలరించే విధంగా బోటింగ్ వంటి అభివృద్ధి పనులకు నాంది పలుకుతున్నామన్నారు. అదే విధంగా వేలాదిగా తరలివచ్చే యాత్రీకుల కోసం అన్న హంగులతో ఆధునికతను జోడించి వసతి గృహాలను నిర్మిస్తున్నట్లు వివరించారు.

వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఛైర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఎపి టూరిజం ఈడి మల్లిరెడ్డి, డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి, డిబిఎం గిరిధర్‌రెడ్డి, ఈఈ సుబ్రమణ్యం, పాలకమండలి సభ్యులు వెంకటరమణారెడ్డి, పూర్ణిమా రాయల్‌మోహన్, ఈశ్వరమ్మ, శ్రావణిభానుప్రకాష్, జడ్పీటీసీ ఎన్.దామోధర్ రాజు, సింగిల్‌విండో ఛైర్మన్ రవిచంద్రారెడ్డి, తహశీల్దార్ మాధవరాజు, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నై వాసులకు పద్మావతి అమ్మవారి దర్శన భాగ్యం ఉత్తరాయణం తరువాత మహాసంప్రోక్షణ

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని తమ ఇలవేల్పుగా, కులదైవమ్‌గా ఎంతో విశ్వాసంతో కొలిచే భక్తుల్లో అత్యధికులు తమిళులే. ఏటా పెరటాసి మాసంలో భక్తులు వందలకిలోమీటర్ల దూరం కాలినడకన వచ్చి వేంకటేశ్వరుని దర్శించుకొంటారు. పెరుమాళ్(తిరుమలేశుడు) ,గోవింద అంటూ భక్తులు తండోపతండాలుగా ఏడుకొండలకు చేరుకుంటారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్న 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లను నెలవారీగా ప్రతి ఏటా అత్యధికంగా తమిళభక్తులే బుక్‌చేసుకుంటున్నారనేది టిటిడి అధికారిక సమాచారం. వెంకన్నను ఎంత భక్తితో కొలుస్తారో ఆయన దేవేరి పద్మావతి అమ్మవారికి భక్తులు అదే భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. ఇప్పుడు తమిళనాడు రాష్ట్రరాజధాని చెన్నై నగరంలోని జిఎన్ శెట్టి రోడ్డులో తిరుమల తిరుపతి దేవస్థానం పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణం చేపడుతోంది. ఈ పనులను నిర్ధేశిత వ్యవధిలో పూర్తిచేసి ఉత్తరాయణం (జనవరి 16తరువాత) రానున్న నూతన సంవత్సరం 2023 మార్చి,ఏప్రిల్ మాసాల్లో మహాసంప్రోక్షణ చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఆలయ నిర్మాణ పనులను చురుగ్గా ,నాణ్యతతో చేపట్టేలా శనివారం తిరుపతి జెఇఒ వీరబ్రహ్మం, చెన్నై స్థానిక ఆలయ సలహామండలి ఛైర్మన్ శేఖర్‌రెడ్డి ,ఇంజనీరింగ్ అధికారులు కలసి పరిశీలించారు. రానున్న ఆంగ్ల నూతన సంవత్సరం 2023లో మార్చినెల నుంచి మేనెల లోపు జమ్మూ, చెన్నై, రంపచోడవరం, సీతంపేటలో నిర్మించిన ఆలయాల కుంభాభిషేకాలు టిటిడి చేపట్టనుంది. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. తిరుమల ప్రధాన ఆలయంలో వెంకన్నకు నిర్వహించే సేవలు, కైంకర్యాలన్నీ ఆయా ప్రాంతాల్లో నిర్మించిన, నిర్మిస్తున్న ఆలయాల్లోనూ యదావిధిగా నిర్వహిస్తారు. దీంతో ఆయారాష్ట్రాల శ్రీవారి భక్తులు ఇష్టదైవాన్ని అనుకున్న సమయంలో దర్శించుకునే భాగ్యం కలగనుంది. దేశవ్యాప్తంగా నిర్మితమైన ఆలయాలను రోజువారీగా 5వేలమంది వరకు భక్తులు దర్శించుకుంటుండగా వారాంతంలో 7వేలమంది భక్తులు వరకు ఆలయాలకు వస్తున్నారనేది అంచనా.

Ref. Special Collector (L.A.) GNSS, Kadapa .
Proceedings No. B/334/2021, Dated : 19-11-2022

ఫారం - సి
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వై.యస్.ఆర్. జిల్లా

నెం.బి/129/2022 తేది : 19-11-2022

క్రింద చూపిన విధంగా, ప్రజా ప్రయోజనార్థం అంటే జి.యస్.యస్.యస్.హెచ్.యస్.యస్.యస్. ఎత్తి పోతల పథకం క్రింద కాలేటి వాగు రిజర్వాయర్ పెంపుదల కోసం వై.యస్.ఆర్.జిల్లా చక్రాయపేట మండలం ఎర్రబొమ్మన పల్లె గ్రామంలోని మొత్తం. 2.61 ఎకరాల భూమి అవసరమని జిల్లా కలెక్టర్/ప్రత్యేక కలెక్టర్ (భూ.సే) జి.యస్.యస్.యస్, కడప అధికారి వారు భావిస్తున్నారు.

పరుసు సంఖ్య	సర్వే నెం.	హక్కు రకం	భూమి రకం	సేకరణ క్రింద విస్తీర్ణం (ఎకరాలలో)	ఆసక్తి గల వ్యక్తి పేరు & చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు, కట్టడాలు వగైరా వివరములు
పట్టా భూములు										
1	725/2A	అనువంశికం	ఇనాం పుంజి	1.11	1) శ్రీమతి మురికినాటి మల్లమ్మ (0.06) భర్త లక్ష్మిరెడ్డి 2) శ్రీమతి మురికినాటి జయమ్మ (0.21) భర్త పెద్ద రెడ్డెప్ప రెడ్డి 3) శ్రీ మురికినాటి చిన్న రెడ్డెప్పరెడ్డి (0.21) తండ్రి సుబ్బిరెడ్డి 4) శ్రీమతి మురికినాటి రమాదేవి (0.21) భర్త రామకృష్ణారెడ్డి 5) శ్రీ మురినాటి ధర్మారెడ్డి (0.21) తండ్రి సుబ్బిరెడ్డి 6) శ్రీమతి మురికినాటి సుశీలమ్మ (0.21) భర్త శేఖర్ రెడ్డి	724	745	723	744	
2	744/2	వారసత్వం	పుంజి	0.20	1) శ్రీ దేవర్ల చైతన్యరెడ్డి (0.12) తండ్రి మాలే రెడ్డి 2) శ్రీ కసిరెడ్డి శ్రీధర్ రెడ్డి (0.02) తండ్రి రామనారాయణ రెడ్డి నదారత్(0.06)	726	56	745	727	బోరు -1
3	745/2A	పిట్టాస్థిరం	ఇనాం పుంజి	0.93	శ్రీమతి .మీగడ సుమత తండ్రి జయచంద్రారెడ్డి	725	744	745/2B	7452B	
4	746/1	అనువంశికం	పుంజి	0.37	శ్రీ మీగడ జయచంద్రారెడ్డి తండ్రి ఆంజనేయ రెడ్డి	745	వి .నెం.53 కుప్పం	746/2	744	మామిడి-10
		మొత్తం:		2.61						

ఏదైన పని రోజున పని గంటలలో (సమయంలో) ప్రత్యేక కలెక్టర్ (భూ.సే) జి.యస్.యస్.యస్, కడప ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) టి.జి.పి.-2, కడప వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ (భూమి కొలతల పటం)ను పరిశీలించవచ్చు భూసేకరణ అధికారి మరియు అతని సిబ్బంది స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ మరియు స్పెషల్ సర్వేయర్‌కి భూమిలోకి ప్రవేశించి, సర్వే చేయడానికి ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి ఏదైన భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలగించడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్ని ఇతర చర్యలను చేయడానికి ప్రత్యేక కలెక్టర్ (భూ.సే), జి.యస్.యస్.యస్., కడప అధికారి అధికారాన్ని ఇవ్వడమైనది.

ప్రత్యే ఉప కలెక్టర్ (భూ.సే) టి.జి.పి-2, కడప వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి ఏ వ్యక్తి లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క లావాదేవీకి అంటే అమ్మకం/కొనుగోలు వంటి వాటికి కారణం కాకూడదు లేదా అటువంటి భూమిపై ఏ విధమైన రుణబారంలను సృష్టించరాదు.

భూసేకరణకు ఏదైన అభ్యంతరాలు వుంటే, మరియు నష్టపరిహారం సంప్రదింపులు ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరికి క్లెయిములను, ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 (పదిహేను రోజులు) లోపల భూమిపై ప్రయోజనం ఉన్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

గమనిక : ఈ బహిరంగ ప్రకటనను http://kadapa.nic.in అను వై.ఎస్.ఆర్. కడప జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో చూచుకొనుట కొరకు ఉంచడమైనది.

యం. రామ్ మోహన్, బి.ఏ.
ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), జి.యస్.యస్.యస్. కడప.

20-11Pg4 :Layout 1 20/11/22 10:53 PM Page 1

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన క్యాసినో వ్యవహారంలో ఈడీ తాఖీదులు అందుకుని విచారణకు హాజరైన హైదరాబాద్ వ్యాపారి చీకోటీ ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ క్యాసినో వ్యవహారం అనేది తెలుగు రాష్ట్రాల్లో నిషేధించబడినా భారత్‌లోని గోవాతో పాటు అనేక దేశాల్లో ఇది చట్టబద్ధంగా కొనసాగుతున్న జూద క్రీడగా తెలిపారు. క్యాసినోలు నిర్వహించ డంవల్ల తాను ఏదో తప్పుచేశానని అనుకోవడం లేదని, ఇదంతా లీగల్‌గానే సాగిందని ఆయన వెల్లడించారు. దీనిపై ఈడీ అధికారులు తనను విచారించిన మాట నిజమేనని, అయితే తనను నమ్ముకుని తనతోపాటు క్యాసినోలకు వచ్చిన వారిపేర్లను తాను ఎక్కడా బయట పెట్టలేదని, ఇది ధర్మం కాదని ఆయన తెలిపారు. తనకు



రాజకీయాలతో సంబంధంలేదని, అన్ని పార్టీల నేతలతో పరిచయాలు వున్నాయని ఆయన చెప్పారు. తాను క్యాసినోలు నిర్వహించి తెలుగు రాష్ట్రాల నుంచి పలువురిని వాటికి తీసుకువెళ్లిన మాట వాస్తవమేనని, ఇందుకు సిగ్గుపడడం లేదని, తనలాంటి చాలామంది వీటిని నిర్వహిస్తున్నారని ఇదంతా అనేకచోట్ల జరిగేదనని ఆయన తెలిపారు. తాను నిర్వహించిన క్యాసినోలకు విఐపిలు, వివిఐపిలు వచ్చింది నిజమేనని, అయితే తాను వారి పేర్లు బయట పెట్టబోనని ఆయన తెలిపారు. కాగా ఇదే అంశంపై మెదక్ డిసిసిబి ఛైర్మన్ దేవేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ క్యాసినోలో ఎలాంటి నేరంలేదని అన్నారు. తాను గోవాలో క్యాసినోలకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. అయితే ఇందులో ఏదో జరిగిపోతుందని అనుకోవడం సరైంది కాదని ఆయన తెలిపారు.

రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్న 'క్యాసినో'

డి.మురళీధర్ అమర్‌నాథ్

హైదరాబాద్‌లోని సైదాబాద్‌కు చెందిన చిన్నపాటి రియల్టర్ చీకోటి ప్రవీణ్ విదేశాల్లో నిర్వహించిన క్యాసినోల వ్యవహారం తెలుగురాష్ట్రాల్లో రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది. వాస్తవానికి ప్రవీణ్ విదేశాల్లో సొంతంగా వీటిని నిర్వహించలేదు. అక్కడి బడా క్యాసినోలకు ప్రవీణ్‌తో పాటు అతని అనుచరులు కొందరు ఇక్కడ ఏజెంట్లుగా వున్నారు. వీరంతా కలిసి తెలుగురాష్ట్రాలకు చెందిన రాజకీయ నేతలు, వారి బంధువులను, బడా బాబులను ప్రైవేటు విమానాలు, హెలికాప్టర్లలో నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్, ఇండోనేషియా సహా ఇంకొన్ని దేశాలలోని క్యాసినోలకు తీసుకువెళ్లడం చాలా కాలంగా జరుగుతోంది. ఇలా వెళ్లినవారు అక్కడ వారం పది రోజుల పాటు జల్సాగా గడిపి తిరిగి రావడం జరుగుతోంది. ఇంతవరకు భాగానేవున్నా ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయలు అక్రమంగా విదేశాలకు తరలివెళ్లినట్లు ఇదంతా ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్లు, డబ్బుల తరలింపులో హవాలా రాయుళ్ల హస్తంవున్నట్లు కేంద్ర దర్యాప్తుసంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఆలస్యంగా తెలుసుకుని విచారణ మొదలు పెట్టింది. నాలుగు నెలలక్రితం జరిగిన మొదటి దఫా విచారణలో మొదట చీకోటి ప్రవీణ్‌తోపాటు అతని అనుచరులు పాల్గొనగా మలిదఫాగా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ సోదరులు మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, టిఆర్ఎస్ ఎంఎల్‌సి రమణ, అనంతపురం జిల్లా వైకాపా ఎంఎల్ఎ గురునాథ్ రెడ్డి, టాలీవుడ్ డైరక్టర్ పూరీ జగన్నాథ్, ఒకప్పటి హీరోయిన్, ప్రస్తుత నిర్మాత చార్మీ కౌర్‌లను ఈడీ విచారించింది. ఇదే సమయంలో మరికొందరికి ఈడీ తాఖీదులు ఇచ్చినట్లు తెలుస్తోంది. తాఖీదులు అందుకున్న వారు గుంబనంగా వుంటూ విచారణకు హాజరయ్యే వరకు ఎవరికీ చెప్పడం లేదు. దీంతో చీకోటి క్యాసినో వ్యవహారం తాలూకు విచారణ ఇప్పట్లో పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. క్యాసినో (మందు, మగువలతో పాటు ఆట పాటలతో పాటు సకల సౌకర్యాలు కలిగిన ఖరీదైన జూద గృహాలు) గురించి అందరికి తెలిసిందే. విదేశాల్లో అనేకచోట్ల ఇవివున్నా మన దేశంలో ఒక్కగోవాలోనే ఇలాంటివి వున్నాయి. పలు రాష్ట్రాల్లో పేకాట క్లబ్బులు వున్నా ఇంతటి వసతులు కలిగిన క్యాసినోలు మాత్రం ఎక్కడాలేవు. అయితే క్యాసినో ప్రియులు ఇప్పటికీ దేశంలో వేలసంఖ్యలో వుండడంతో గోవాలోని క్యాసినోలకు సంవత్సరం పొడవునా ఫుల్‌గిరాకి వుంటుంది. ఇక్కడి క్యాసినోలకు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలతోపాటు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో జూదగాళ్లు తరచూ వెళుతుంటారు. క్యాసినోల నిర్వాహకులకు ఆయా ప్రాంతాలలో లోకల్ ఏజెంట్లు వుంటారు. ఈక్రమంలో వారికి గోవాలోని క్యాసినో నిర్వాహకులు గిరాకీనిబట్టి కమీషన్లు అందజేస్తుంటారు. ఇలా గోవాలోని

క్యాసినోలకు లోకల్ ఏజెంట్లుగా పనిచేసిన కొందరు ఆ తరువాత శ్రీలంక, థాయ్‌లాండ్, నేపాల్, ఇండోనేషియా సహా ఇంకొన్ని దేశాల్లోవున్న విలాసవంతమైన క్యాసినోలలో వాటాలు పొందే వరకు లేదా వాటికి భారత్‌లో లోకల్ ఏజెంట్లుగా ఎదిగే స్థాయికి ఎదిగారు. ఇదే సమయంలో కొందరు క్యాసినో ఏజెంట్లు పొరుగునే వున్న చిన్నదేశం నేపాల్‌తో పాటు ఆ దేశానికి, సరిహద్దుల్లో భారత భూభాగంలో జన సంచారం తక్కువగా వుండే గ్రామీణప్రాంతాలలో సొంతంగా క్యాసినోలను ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగి దండిగా సంపాదించసాగారు. ఇలా ఈ స్థాయికి ఎదిగిన కొందరిలో హైదరాబాద్‌కు చెందిన సైదాబాద్‌వాసి చీకోటి ప్రవీణ్, బోయిన్‌పల్లి ఆర్య సమాజ్ ప్రాంతానికి చెందిన మాధవరెడ్డితో పాటు ఇంకొందరు కొన్నేళ్లుగా శ్రీలంక, నేపాల్, ఇండోనేషియాలలో క్యాసినోలను నిర్వహించడం, లేదా అక్కడి క్యాసినోల నిర్వాహకులతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని తెలుగు రాష్ట్రాలనుంచి జూదగాళ్లను స్పెషల్ ఫ్లైట్‌లు, హెలికాప్టర్‌లలో తరచూ ఆయా ప్రాంతాలకు తరలిస్తూ దండిగా సంపాదించినట్లు ఈడీ గుర్తించింది. కాగా చీకోటి ప్రవీణ్, మాధవరెడ్డిలతోపాటు వారి అనుచరులు కొందరుకొంతకాలంగా క్యాసినో ప్రియులను శ్రీలంకకు తీసుకువెళ్లి అక్కడ వారం రోజుల పాటు క్యాసినోలలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసే వారని ఈడీ గుర్తించింది. ఇందుకోసం ఒక్కోవ్యక్తి దగ్గర మూడు లక్షలరూపాయల నుంచి ఐదు లక్షలరూపాయల వరకువసూలు చేసే వారని ఈడీకి సమాచారం అందింది. శ్రీలంకలో ఏడాది గా ఆర్థిక, రాజకీయసంక్షోభం ఏర్పడడంతో క్యాసినోలఏజెంట్లు తమ మకాంను ఇండోనేషియా, నేపాల్‌కు మార్చారని, ఇదే సమయంలో నేపాల్ పశ్చిమ బెంగాల్‌కు సరిహద్దులోభారత్‌లో గల సిలిగురి, నేపాల్, బిహార్, యుపి సరిహద్దుల్లో గలగ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకంగా ఎవరికి అనుమానం రాకుండా జూద గృహాలను నిర్వహించే వారని ఈడీ తేల్చినట్లు తెలిసింది. ఇందులో ప్రవీణ్, మాధవరెడ్డిలు గత జూన్ నెల పదవ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు ఇండో నేపాల్ సరిహద్దులో ఓ క్యాసినో ఏర్పాటు చేసి ఇందుకోసం ప్రత్యేకంగా భారీగా ప్రైజ్ మనీని గెలుపొందిన వారికి చెల్లించారని ఈడీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ డబ్బు కోట్లరూపాయలలో వుందని ఈడీ గుర్తించింది. హైదరాబాద్, వైజాగ్‌ల నుంచి ప్రత్యేక విమానంలో మొదట పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురికి అక్కడినుంచి రోడ్డు మార్గం ద్వారా నేపాల్‌లోని క్యాసినోల స్థావరాలకు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిని తీసుకువెళుతున్నట్లు గుర్తించిన ఈడీ అధికారులుదీనిపై పక్కా సమాచారంతో హైదరాబాద్‌లో ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్ సహా ఏడుగురు వ్యాపారుల ఇళ్లపై గత ఆగస్టునెలలో రెండు దఫాలుగా మొత్తం ఎనిమిది చోట్ల దాడులు చేసి, కీలక పత్రాలను జప్తు చేయడం సంచలనం రేపింది. ఇదే సమయంలో ప్రవీణ్, మాధవ రెడ్డిలతో పాటు మరికొందరిని మూడు రోజుల పాటుగంటల తరబడి ప్రశ్నించి అనేక ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. విచారణ అనంతరం ఈడీ అధికారులు వీరి బ్యాంకు ఖాతాలను పరిశీలించి కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారని తెలిసింది. క్యాసినోలకు కావాల్సిన నగదును హైదరాబాద్‌లోనే ఇందులో పాల్గొనే వారినుంచి వసూలుచేసి, దీనికి బదులుడాలర్ల రూపంలో హవాలా రూపంలో క్యాసినో కేంద్రాలకు తరలించినట్లు ఈడీ తేల్చడం మరింత సంచలనం రేపింది. ఇందుకోసం హైదరాబాద్‌లోని బేగంబజార్, జూబ్లీహిల్స్ లో హవాలా ఏజెంట్లు రంగంలోకిదిగి పనులు చక్కబెట్టినట్లు ఈడీతేల్చింది. ఈక్రమంలోనే ఫెమా నిబంధనలు ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారణకు వచ్చిన ఈడీ అధికారులు ఆకోణంలో సమాచారం సేకరించి క్యాసినో నిర్వాహకులను విచారించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో క్యాసినోలలో పాల్గొన్న రాజకీయ నాయకులు, సెలబ్రటీలు, సినీతారల వివరాలను కూడా ఈడీ అధికారులు సేకరించినట్లు సమాచారం. మలిదఫాగా గత బుధవారంనాడు మంత్రి తలసాని సోదరులు మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్‌లను ఈడీ అధికారులు ఫెమా చట్టం తాలూకు నిబంధనలు, మనీ ల్యాండరింగ్ చట్టంలో భాగంగా విచారించినట్లు తెలిసింది. గతంలో వీరిద్దరు చీకోటితోకలిసి పలువిదేశాలకు క్యాసినోలకు వెళ్లినట్లు ఈడీగుర్తించి దీని ఆధారంగానే వీరిని విచారించిన ట్లుగా తెలిసింది. గతంలో వీరిద్దరు చీకోటి అనుచరులుగా వున్న ట్రావెల్ ఏజెంట్లు విదేశాలకు బుక్ చేసిన ఫ్లైట్ టికెట్లలో కొన్ని మహేష్ యాదవ్, ధర్మేందయాదవ్‌ల పేర్లువున్నట్లు ఈడీగుర్తించినట్లు తెలిసింది. విదేశాల్లో క్యాసినోలకు హాజరైనతీరు, ఈ సందర్భంగా జరిగిన ఆర్థిక లావాదేవీల గురించి వీరిద్దరిని ఈడీ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు సమాచారం. విదేశాలలో క్యాసినోలలో పాల్గొనేందుకు వెళ్లిన సమయంలో ఇక్కడి నుంచి తీసుకువెళ్లిన నగదు విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు పాటించారా? లేదా? అనే అంశంపైనా ఈడీ అధికారులు తలసాని సోదరులను ప్రశ్నించినట్లు సమాచారం. వీరి తరువాత మరుసటి రోజున అనంతపురం జిల్లా వైకాపా ఎంఎల్ఎ గురునాథ్ రెడ్డిని, టాలీవుడ్ డైరక్టర్ పూరీ జగన్నాథ్, నిర్మాత చార్మి కౌర్‌లను, శుక్రవారం నాడు టిఆర్ఎస్ ఎంఎల్‌సి రమణలను ఈడీ విచారించింది. ఇందులో రమణ విచారణ సమ యంలో అస్వస్థత లోనవడంతో ఆసుపత్రికి తరలించారు. ఇదే కేసులో మంత్రి తలసారి పిఎ హరీష్‌తో పాటు మరికొందరికి ఈడీ తాఖీదులు జారీ చేసింది. దీంతో క్యాసినోల వ్యవహారంపై ఈడీ విచారణ ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. ●

పశ్చిమబెంగాల్

పదవుల పంతం..

ఎ.వి.వి ప్రసాద్

ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల కేంద్రంపైమరింత పదునైన బాణాలను సంధిస్తున్నారు. ఒకదాని తర్వాత మరొకటి ప్రయోగిస్తూనే ఉన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బద్ధవ్యతిరేక ముఖ్యమంత్రులలో ఆమె మొదటి వారు కావడంతో మిగిలిన వారి కంటెకాస్త ఎక్కువగానే ఆమె విమర్శలు చేస్తూ ఉంటారు. ఎప్పటికైనా ఏవిధంగానైనా తాను కూడా ప్రధాన మంత్రి కావాలన్నది ఆమె రాజకీయ సంకల్పం. అలా ఆమె ఇటీవల కాలుదువ్వుతున్న వాటిలో సిబిఐ, ఇ.డి లు, పార్లమెంటరీ కమిటీలు కనిపిస్తాయి. బెంగాల్ ప్రభుత్వాన్ని శక్తిహీనం చేయడానికి కేంద్రం ఇడి, సిబిఐలను ప్రయోగిస్తున్నదంటూ విరుచుకుపడుతున్న మమత తాజాగా పార్లమెంటరీ కమిటీలపై కూడా తమ యుద్ధాన్ని ప్రకటించారు. వారం రోజుల క్రితం బీర్భూమ్ జిల్లా పార్టీ అధ్యక్షుడు 'కెస్టొ'ను పోలీసులు అరెస్టు చేసినప్పటి నుంచి ఆమె రగిలిపోతున్నారు. తమకు సంబంధం లేకపోయినా, వివిధ కేసుల కింద సిబిఐ, ఇడి ఇరికిస్తున్నాయనీ, తృణమూల్ కాంగ్రెస్ నేతలలో అధైర్యాన్ని పెంచడానికే కేంద్రం అటువంటి చర్యలకు పాల్పడుతున్నదనీ ఆమె ఆరోపిస్తున్నారు. వారి బెదరింపులు చూసి మీరు భయపడకండి. మిమ్మల్ని రక్షించుకోవడానికి నా ప్రాణం ఉన్నంత వరకు ప్రయత్నిస్తూనే ఉంటాను' అంటూ తమ నేతలలో ధైర్యాన్ని కలిగించడానికి ఆమె ప్రయత్నిస్తున్నారు. వారం రోజులుగా ఈ వివాదం రగులుతున్న సమయంలోనే కేంద్రం కొన్ని పార్లమెంటరీ కమిటీల అధ్యక్షుల్ని ప్రకటించడం, వాటిలో ఒక్కటి కూడా టిఎంసికి లభించకపోవడంతో ఆమె ఇప్పుడు మరింతగా కత్తులు నూరుతున్నారు. కేంద్రానికి రెండువారాల గడువు ఇస్తున్నాననీ, ఈలోగా తప్పుదిద్దుకొనకపోతే ప్రత్యక్ష యుద్ధాన్ని ప్రకటిస్తామనీ ఆమె హెచ్చరిస్తున్నారు. ఆమె లేవనెత్తిన ఈ కొత్త వివాదాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే టిఎంసి వాదనలో నిజం ఉన్నదనే అనిపిస్తుంది. లోక్‌సభలో ఆధిక్యత కలిగిన జాతీయ స్థాయి ఉన్న ప్రాంతీయ పార్టీలలో తృణమూల్ కాంగ్రెస్ మొదట చెప్పుకోవలసిన పార్టీయే. అందులోసందేహం లేదు. లోక్‌సభలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తర్వాత, అధిక ప్రతిపక్ష ఎంపీలున్న పార్టీగాతృణమూల్ కాంగ్రెస్‌ను చెప్పవచ్చు. ఆ పార్టీకి 36మంది ఎంపీలుండగా, తర్వాత 34 మంది ఎంపీలతో డిఎంకె పార్టీ రెండోస్థానంలో ఉంది. అది కూడా జాతీయస్థాయి కలిగిన ప్రాంతీయపార్టీయే. కానీ ఆపార్టీకి మూడుకమిటీల అధ్యక్షులను ఇచ్చి తమకు ఒక్కటికూడా ఇవ్వకపోవడమేమిటన్నది ఆమెప్రశ్న. కేంద్రానికి అనుకూలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు పార్లమెంటరీ కమిటీల

మమతాబెనర్జీ

అధ్యక్ష పదవులు కట్టబెడుతున్నారనీ, కేంద్రాన్ని వ్యతిరేకించే వారికి మొండిచేయి చూపుతున్నారనేది ఆమె ఆరోపణ. గణాంకాలు పరిశీలిస్తే ఆమె ఆరోపణల్లోఅసత్యం లేదనే అనిపిస్తుంది. పార్లమెంటరీ కమిటీలను కేంద్రం ఇటీవల పునర్వ్యవస్థీకరించి కొత్తఅధ్యక్షులను నియమించింది. కొన్ని కమిటీలకు పాతవారినే కొనసాగించింది. వివిధ పార్లమెంటరీ కమిటీలకు మొత్తం 56మంది ఛైర్‌పర్సన్‌లను నియమించగా, వాటిలో ఒక్కటి కూడా తృణమూల్ కాంగ్రెస్‌కు లభించకపోవడంతో ఈఅంశం ఇప్పుడు తీవ్రవివాదాస్పదమవుతోంది. కేంద్రానికి అనుకూలంగా ఉండే విపక్షాలకుకూడా అధ్యక్ష పదవులు పంచిపెట్టారనీ, వ్యతిరేకించే వారికి నిబంధనల ప్రకారమైనా ఒక్కటి కూడా ఇవ్వలేదనీ టిఎంసి బాహాటంగానే నిప్పులు చెరుగుతోంది. అలా ఒక్కకమిటీ కూడాదక్కని పార్టీలలో ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్)కూడా ఉంది. ఆ పార్టీకి కూడా లోక్‌సభలో 10మంది ఎంపీలుఉన్నా, ఒక్క ఛైర్మన్ పదవి అయినా లభించకపోవడం గమ నించవలసిన అంశం. ఆప్ కూడా కేంద్రానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విషయం తెలిసినదే. గుజరాత్‌కుజరుగనున్న ఎన్నికలలో బిజెపికి గట్టిపోటీఇస్తూ అధికారంలోకి రావడానికి యధాశక్తిప్రయత్నాలు చేస్తోంది. పంజాబ్‌లో అధికారాన్ని చేజిక్కించుకోవడమేగాక, మరో రెండుమూడు రాష్ట్రాలలోనైనా అధికారంలోకి రావాలనీ, అధికారం దక్కకపోతే కనీసం ప్రధాన ప్రతిపక్షంగానైనా ఉండాలనీ ఆప్ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ కేంద్రంలోని బిజెపికి 'కంటిలోని నలుసు'లా మారడంతో ఆ పార్టీకి కూడా ఒక్క ఛైర్మన్ పదవి దక్కలేదని భావిస్తున్నారు. అయితే 21 సీట్లున్న బిజెడి(బిజూజనతాదళ్)కి మాత్రం రెండు ఛైర్మన్‌పదవులు లభించాయి. ఆపార్టీ కేంద్రంతో 'రాజీ' ధోరణిలో సాగడం అందుకు కారణమైతే కావొచ్చు. జాతీయ ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు 5 ఛైర్మన్ పదవులు లభించగా, ఎపిలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీకి 2, తెలంగాణలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్‌కు ఒకటి లభించాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని వ్యతిరేకించే వారికి ఒక్క ఛైర్మన్ పదవి కూడా ఇవ్వరాదని భావిస్తే టిఆర్ఎస్‌కు కూడా లభించి ఉండకూడదు. ఎందుకంటే టిఎంసి కంటె ఎక్కువగానే టిఆర్ఎస్ కేంద్రాన్ని విమర్శిస్తూంటుంది గనుక. కానీ టిఆర్ఎస్‌కు ఒక్కటైనా ఇచ్చారుగనుక (పార్టీకి ఉన్నఎంపీలు 16) కేంద్రం విధానం టిఎంసి విమర్శిస్తున్నట్లు అదికాదనే భావించాలి. కానీ తక్కువ ఎంపీలున్నవారికి కమిటీల అధ్యక్ష పదవులు లభించడం, పార్లమెంటులో మూడవ పెద్దపార్టీ అయిన టిఎంసికి ఒక్కటి కూడా లభించకపోవడం వివాదాస్పమవుతున్నది గనుక, అది భారీ తుపానుగా మారకుండా కేంద్రం తగినచర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం. ఆ ఛైర్మన్ పదవులు లాంఛనమేగనుక ఇచ్చినంత మాత్రాన కేంద్రానికి వచ్చిన నష్టంగాని, పుచ్చుకొన్నవారికి వచ్చే లాభంగాని ప్రత్యేకంగా ఏమీ ఉండదు. ఆయాశాఖలు సక్రమంగా పనిచేస్తున్నాయా, లేదా అని పరిశీలించడమే ఈ కమిటీల ప్రధాన బాధ్యత. వాటిలోఅన్ని ప్రతిపక్షాలకు చోటు లభిస్తేనే ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించినట్లవుతుంది. ఈ మార్పు కనిపిస్తేనే మంచిది. ●

అమెరికా

'స్పీకర్' రేసులో హకీమ్‌జెఫ్రీస్!

గన్ని మోహన్

ఉభయసభల్లో స్వల్ప స్థాయి పట్టుసాధించిన అమెరికా రిపబ్లికన్లు ఇపుడు బైడెన్‌కు చెక్‌పెట్టేపనిలోపడ్డారు. ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ప్రతినిధులసభకు స్వల్ప మెజార్టీ సాధించిన రిపబ్లికన్లు ఇపుడు స్పీకర్ పదవిపై ఫోకస్ పెంచారు. డెమొక్రాట్ల తరపున గడచిన రెండుదశాబ్దాలుగా స్పీకర్‌గా వ్యవహరించిన నాన్సీ పెలోసీ జనవరి నుంచి తాను ఈ నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకోవాలనుకుంటున్నట్లు ప్రకటించడంతో ఇపుడు రిపబ్లికన్లు స్పీకర్ పదవిని ఎలాగైనా సాధించే పట్టుదలతో కనిపిస్తున్నారు. అందుకు భిన్నంగా ఇపుడు డెమొక్రాట్లు కూడా తమ వ్యూహచాతుర్యం ప్రదర్శిస్తూ అన్నివర్గాలకు ఆమోదయోగ్యమైన నాయకుడిని రంగంలోనికి దించుతున్నారు. 82ఏళ్ల కాలిఫోర్నియా ప్రతినిధిగా ఎన్నికైన పెలోసీ సభలోనే తన ప్రసంగంలో తన వైఖరిని ప్రకటించారు. ఈమె ప్రసంగిస్తున్న సభకు అనేకమంది రిపబ్లికన్లు హాజరుకాకూడదని నిర్ణయించుకున్నప్పటికీ ఆమెమాత్రం తాను నాయకత్వ బాధ్యతలనుంచి తప్పుకుంటానని, అయితే శాన్‌ఫ్రాన్సిస్కో ప్రతినిధిగా కొనసాగుతానని వెల్లడించారు. చట్టసభకు 35ఏళ్లుగా ఇదేస్థానం నుంచి ఆమెఎన్నికవుతూ వచ్చారు. పెలోసీ తప్పుకుంటానని ప్రకటించడంతో ఇపుడు యుఎస్ కాంగ్రెస్ సభకు భారతీయ సంతతికి చెందినవ్యక్తి రేసులోకి వచ్చారు. డెమొక్రాట్ నేతగానే భారతీయ సంతతికి చెందిన హకీమ్‌జెఫ్రీస్ స్పీకర్ అవుతారన్న ప్రచారం ఊపందుకుంది. సభ మెజార్టీనేత స్టెనీ హోయర్, సభ మెజార్టీ విప్ జిమ్ క్లైబర్న్ కూడా హకీమ్‌కు మద్దతిచ్చారు. రిపబ్లికన్ల పట్టు పెరిగిన సభలో వీరుకూడా తమపదవులనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రతినిధులసభ సభ్యుడు రాజాకృష్ణమూర్తి మాట్లాడుతూ హకీమ్ జెఫ్రీస్ తకు బాగాపరిచయం ఉన్న నాయకుడని, అతనొక సమర్థుడైన భారతీయ సంతతికి చెందిన నాయకునిగా ఎదిగారని వెల్లడించారు. రానున్న సభకు డెమొక్రటిక్ మైనార్టీ నేతగా కొనసాగేందుకు జాఫ్రీపేరు రావడం కూడా సంతోషంగానే ఉందని పేర్కొన్నారు. 52ఏళ్ల హకీమ్ బ్రూక్లిన్‌ప్రాంతానికి చెందినవారు. న్యూయార్క్, బింగ్‌హంటన్, జార్జిటౌన్ వర్సిటీ, న్యూయార్క్‌వర్సిలీ లాస్కూలు నుంచి పట్టాలుపొందారు. న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించిన హకీమ్ కీలక విధానాలపైఎంతో కృషిచేసిన నేతగా పేరుంది. అంతేకాకుండా గిట్టుబాటు ధరల్లో గృహపథకం రూపకల్పనలో కీలకమైన వ్యక్తిగా నిలిచారు. జెఫ్రీస్ స్పీకర్‌పదవికి పోటీలో ఉంటానని ప్రకటించడంతో కాంగ్రెస్ ప్రతినిధులసభకు అమెరికాలో మొట్టమొదటి నల్లజాతీయుడిగా ముద్రపడ్డారు. ట్రంప్‌పై ప్రవేశపెట్టిన పదవీచ్యుతి తీర్మానం ప్రవేశ

హకీమ్‌జెఫ్రీస్

పెట్టడంలో కీలకమైన డెమొక్రాట్‌గా కూడా నిలిచారు. ట్రంప్ తన పదవిని, హోదాను దుర్వినియోగం చేస్తున్నారని, చట్టసభల్లో మనం ఉన్నది దేనికి? ఇటువంటి వాటినుంచి అమెరికా రాజ్యాంగం, దేశాన్ని పరిరక్షించడానికి కాదా? అంటూ ఆయన ఆనాడు ట్రంప్ పదవీచ్యుతి తీర్మానంలో కీలకంగా వ్యవహరించారు. గతవారంలోనే తానుసభస్పీకర్ పదవికిపోటీలో ఉన్నానని ప్రకటించడంతో ఇప్పటివరకూ చూస్తే ఎలాంటి పోటీలేని వ్యక్తిగా ఆయన ఒక్కరే కనిపించారు. జెఫ్రీస్ ఉద్యోగవర్గానికి చెందిన సోషల్ వర్కర్ కుమారుడు. బ్రూక్లిన్ నల్లజాతీయుల గుండెల్లో నిలిచి ఉన్న వ్యక్తిగా ముద్రపడ్డారు. ఎవరు ఏంచెప్పినా వినడం, ఏ ఒక్కరి ప్రశ్నకు వెంటనే స్పందించకుండా జాగ్రత్తగా ఓర్పుగా సంయమనంతో వ్యవహరిస్తాడని జెఫ్రీస్‌కు పేరుంది. ప్రతినిధులసభలో డెమొక్రాట్లు తమ నేతను సహజంగానే ఈనెల 30వ తేదీ ఎన్నుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతసభ స్పీకర్‌పెలోసీతోపాటు ఇతర సీనియర్ డెమొక్రాట్లు కూడా సభలో యువతరానికి ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించే లక్ష్యంతోఉన్నారు. 435 మంది సభ్యులున్న ప్రతినిధులసభకు ఇపుడు స్పీకర్ ఎన్నిక అనివార్యం అవుతోంది. ఇపుడు ప్రతినిధుల సభాపక్ష నేతగా ఉన్న స్టేని హోయర్ వయోభారంతో ఉన్నాడు. ఆయనసైతం నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు విముఖంగా ఉన్నారు. అలాగే సౌత్‌రోలినా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జేమ్స్‌క్లిబర్న్ పేరు కూడా వాడుకలో ఉంది. జోబైడెన్ ప్రాథమిక స్థాయి ఎన్నికల ప్రచారంలోనే క్లైబర్న్ ఎంతోకీలకంగా వ్యవహరించారు. ఇపుడు డెమొక్రాట్ల పక్షనేతగా ఆయనకూడా రేసులో నిలిచేఅవకాశం ఉన్నప్పటికీ హకీమ్ జెఫ్రీస్‌కు ఎక్కువ మద్దతు లభిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. అలాగే అమెరికా ప్రతినిధులసభాపక్ష డెమొక్రాట్ నేత విప్ పదవికిసైతం డిమాండ్‌పెరిగింది. మసాచుసెట్స్‌కు చెందిన కేథరిన్ క్లార్క్ఈ పదవికి పోటీపడుతున్నాడు. అటు సభాపక్షనేత, ఇటు విప్ పదవులకుసైతం డెమొక్రాట్లపరంగా డిమాండ్ పెరిగింది. విలక్షణరాజకీయ వేత్తగా పేరుపడిన నాన్సీ పెలోసీ తైవాన్‌పర్యటన సందర్భంగా ఎంతటి వివాదాలు చెలరేగినా మొక్కవోని ధైర్యంతో ఆమె తైవాన్‌లో పర్యటించి వచ్చారు. ఓపక్క చైనా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేసింది. ఒక దశలో అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని కూడా హెచ్చరికలుచేసినా నాన్సీ పెలోసీ తైవాన్ భూభాగంలో అడుగుపెట్టి చైనీయులకు సైతం వణుకు పుట్టించారు. అలాగే హాంకాంగ్‌ను కూడా పర్యటించిన పెలోసీ ముక్కుసూటి తత్వం, విలక్షణ రాజకీయాలకు పెట్టిందిపేరుగా నిలిచారు. గతనెలలోనే ఆమె భర్తపై ఇంట్లోనే జరిగిన దాడితో ఆమె కొంత కలవరపాటుకు గురవడంతోపాటు వయోభారం మీదపడుతుండటంతో ఆమె క్రియాశీలక రాజకీయాలనుంచి దూరంగా ఉండాలని భావించారు. అందువల్లనే నాయకత్వ భాధ్యతల్లో ఉండబోనని అయితే సభలోప్రతినిధిగా మాత్రం కొనసాగుతానని ఆమెప్రకటించి సంచలనం కలిగించారు. ఇపుడు ఈపదవికి రేసులో హకీమ్ జెఫ్రీస్‌పేరుఒక్కటే ప్రముఖంగా వినవస్తుండటంతో మరోభారతీయమూలాలున్న నాయకుడు అమెరికా చట్టసభలకు నాయకత్వం వహించనున్నాడని స్పష్టం అవుతోంది. ●

ఐటిరంగంపై ఆర్థిక మాంద్య ప్రభావం!

రుద్రరాజు

కొవిడ్ సమయంలో ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలు తీవ్ర సంక్షోభానికి గురయ్యాయి. అత్యధికులు ఉపాధిని కోల్పోయారు. ఆకలి మరణాలు సంభవించాయి. చాలా మంది చిన్నారులు అనాథులుగా మారారు. అయితే ఇంతటి క్లిష్ట సమయంలో కూడా ఐటి రంగం మాత్రం ఒక వెలుగు వెలిగింది. ఎన్నో కొత్త నియామకాలు చేపట్టింది. ఉద్యోగులకు ఎన్నో ప్రోత్సాహకాలు అందించింది. ఏఒక్క పని దినం కూడా వృధాకాకుండా కొవిడ్ సమయంలో వర్క్‌ఫ్రమ్ హోమ్ చేపట్టి ఉద్యోగులకు అదనపు సౌకర్యాలు అందిస్తూ ఐటి రంగం అద్భుత ప్రగతిసాధించింది. ఈ సమయంలో నిపుణులైన ఉద్యోగులకు అద్భుత అవకాశాలు లభించాయి. ప్రాంగణ నియామకాల

అధికారుల గైర్హాజరుపై సభ్యుల మండిపాటు...

- సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు చేపట్టాలని తీర్మానం

గాండ్లపెంట, నవంబర్ 19, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం మూడు నెలలకు ఒక సారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరుకాకపోతే తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మండిపడ్డారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి తాతం జగన్‌మోహన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో సర్పంచ్‌లు సుదాకర్, శివప్పనాయుడు తదితరులు మాట్లా డుతూ సమావేశానికి విద్యుత్, ఉద్యానవనం, ఇరిగేషన్, ఆర్‌టిసి తదితర శాఖలకు సంబంధించిన అధికారులు రాకపోతే తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని వారు సమావేశంలో మండిపడ్డారు. ముఖ్యంగా ట్రాన్స్‌కో అధికారులు గత మూడు సమావేశాల నుండి హాజరుకాడం లేదని ఎంపిటిసి సభ్యులు జయరామకృష్ణరెడ్డి సమావేశంలో దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా సమావేశానికి హాజరుకాని వారిపై చర్యలు తీసుకోవాలని ఈ మేర కు తీర్మాని ంచిన ట్లు ఎంపిపి తెలియజేశారు. మండలంలో ప్రజా ప్రతినిధు లకు ఏమా త్రం గౌరవించలేదని సభ్యులు అసహనం వ ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపిడిఓ అంజినప్ప మాట్లాడుతూ గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు సంబంధించి అందరి సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. గ్రామ పంఛాతీయలకు కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన15వ ఆర్థిక సంఘం నిధుల్లో 50 శాతం సిసిఆర్ పనులకు, మిగితా 50 శాతం పారిశుధ్యం, గ్రీన్ అంబాసిడర్‌లకు ఖర్చు చేయాల్సిందిగా ఎంపిడిఓ సర్పం చ్‌లకు తెలియ జేశారు. ఈ నిధులకు సంబంధించి ఎఆ ఖర్చు పెట్టా లో విధివిధానాలపై ఎంపిడిఓ సమావేశంలో చర్చించారు. సమావేశంలో ఎం ఈఓ కృష్ణనాయక్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 58 ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని, అందులో 2300 మంది విధ్యార్థులు చదువుతున్నారని వారందరికీ ప్రభు త్వం అందించే అన్ని సం క్షేమ పథకాలు అమలు పరుస్తు న్నామని తెలియజేశారు. సమా వేశంలో పశువైధ్యాధికారి మాట్లాడుతూ పశువులకు తప్పని సరిగా సకాలంలో వ్యాక్సీన్ వేయించు కోవాలని పాడి రైతులకు సూచి ంచారు. ముఖ్యంగా జగనన్న పాలవెల్లువ కార్యక్ర మా న్ని జయప్రద్రం చేయవలసిందిగా సూచించారు. వివిధ కారణాలతో చని పోయిన పాడి పశువులకు ప్రభుత్వం భీమా పరిహారం ఇవ్వాలని సర్పంచ్ శివప్పనాయుడు తెలిపారు. పాడిరైతులు లక్షల్లో నష్టపోతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మండల పరిధిలోని పట్రవాండ్లపల్లిలో జరుగుతున్న అంగన్‌వాడీ సెంటర్ విషయమై తనకు ఎటు వంటి సమాచారం ఇవ్వలేదని మల్లమీదపల్లి ఎంపిటిసి భారతి తెలియజేశారు. మండలంలో పనిచేస్తున్న పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు మధ్యాహ్నంకి ఇంటికి వెళ్ళి పోతున్నారని ఎంపిపి సమావేశంలో పేర్కొన్నారు. అర్హులైన వారిం దరికీ పొజీ షన్ సర్టిఫికెట్స్ అందజేస్తామని ఆర్ఐ అశోక్ తెలిపారు. సమావే శంలో జెడ్పిటిసి సభ్యురాలు అమరావతి, ఏఓ లక్ష్మీప్రియ, ఏపియం సూర్య నారాయణ, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి జగన్‌మోహన్

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

-55వ గ్రంథాలయ వారోత్సవాలు

నల్లచెరువు, నవంబర్ 19, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక ఎంపిపి పాఠశాలలో శనివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి ప్రసాద్‌నాయక్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగ నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ప్రసాద్‌నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో పిల్లలు సెల్‌ఫోన్స్, ఫేస్‌బుక్, వాట్సప్, వీడియో గేమ్స్‌తో సమయాన్ని వృధా చేస్తున్నారని, విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గ్రంథాలయాలకు పంపించాలన్నారు. అక్కడ లభించే పలు రకాల పుస్తకాల అవగాహన కల్పించి పుస్తకపఠనంపై శ్రద్ధ తీసుకునేలా కృషి చేయాలన్నారు. పుస్తకాలపై లైబ్రరీ నందు పలు రకాల పుస్తకాలపై అవగాహన కల్పించారు. పుస్తకాలను మించిన స్నేహితుడు లేడని, ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని లైబ్రరీ నందు రకరకాల పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని ,వాటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విధ్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచన వారిపై ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్‌రెడ్డి చేతల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విధ్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

విధ్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా 55వ గ్రంథాలయ వారోత్సవాలు

విధ్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

తనకల్లు, నవంబర్ 19, ప్రభాతవార్త:

55వ గ్రంథాలయ వారోత్స వాల లో భాగంగా మండల కేంద్రం లోని గ్రంథాలయంలో శనివారం మండల విద్యాధికారి లలితమ్మ అధ్యక్షతన గ్రంథాలయ వారోత్స వాలను ఘనం గా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధి కారి మాట్లాడుతూ చిన్నతనం నుంచి విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. పిల్లలు అభివృద్ధి చెందాలంటే పుస్తక పఠనం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఈ. వెంకటరమణ మాట్లాడుతూ విధ్యార్థులు గ్రంథాలయాలను సందర్శించి జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. గ్రంథాలయాధికారి మాట్లాడుతూ మండలంలో గ్రంథాలయం అందరికీ అందుబాటులో ఉందని, అందరూ గ్రంథాలయ సభ్యత్వాన్ని తీసుకొని పుస్తకాలు తీసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి విధ్యాదికారి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగుట్టపల్లి ప్రధానో పాధ్యాయులు ఆదినారాయణ, గ్రంథా లయ అధికారి ఎస్. మస్తాన్‌వలి, యంపిపి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సుబ్బన్న, యంపియూపి ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. గౌస్‌అహ్మద్, కెజిబివి ఎస్ఓ విజయలక్ష్మి, కేజిబివి స్కూల్ పిఈటి రాధా, రిటైర్డ్ ఉధ్యోగి రమణరెడ్డి, విధ్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు

గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి మట్లాడుతున్న ఎంఈఓ

గాండ్లపెంట, నవంబర్ 19, ప్రభాతవార్త:

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాల య అధికారిని ఎస్ ఫరియాబాను ఆధ్వర్యంలో శనివారం మండంలో ఉన్న జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డిజిటల్ గ్రంథాలయం గురించి మరియు మహిళా సాధికారత, దిశ చట్టం గురించి, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విధ్యాశాఖాధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రంథాలయాలు విధ్యార్థులకు విజ్ఞాన బాండాగారాలని, విధ్యార్థులు విధ్యార్థి దశనుండి పుస్తకపఠనాన్ని అలవరు చుకుంటే విజ్ఞానవంతులు అవుతారని తెలియజేశారు. అదేవిధంగా స్థానిక ఆదర్శ ఉన్నత పాఠశాలలో గ్రాంథాలయ అధికారిని ఎస్. ఫరియాబాను మహిళా సాధికారికపై మరియు దిశ చట్టంపై విధ్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొ ందిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యా యులు కె. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, విశ్వనాథ్‌రెడ్డి, గంగాధర్, చిన్నప్ప, పిడి రాజశేఖర్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం, రూ 3.5 లక్షలు ప్రభుత్వానికి ఆదాయం

ఓబుళదేవరచెరువు, నవంబర్ 19, ప్రభాతవార్త : వివిధ మద్యం కేసులలో పట్టుబడిన వాహనాలను శనివారం వేలం వేయగా రూ 3.5 లక్షలు ప్రభు త్వానికి ఆదాయం సమకూరిందని ఎస్సై గోపి తెలిపారు. సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నల్లమాడ సిఐ నిరంజన్‌రెడ్డి, తనకల్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ సమక్షంలో 10 ద్విచక్రవాహనాలు, ఒక 407 వాహనాలకు వేలం పాట నిర్వహించారు. 11 వాహనాలను ఔత్సాహికులు వాటిని రూ 2,99000 వేలకు దక్కించుకోవడంతో జిఎస్టీతో కలిపి మొత్తం రూ 3,54620 ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు.

వేలం పాట నిర్వహిస్తున్న పోలీసులు

పుస్తకపఠనంతో మేధోసంపత్తి మెరుగు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 19, ప్రభాతవార్త : పుస్తకపఠంతో మేధోసంపత్తి మెరుగు పడుతుందని ఎంపిపి పర్వీన్‌భాను పేర్కొన్నారు. 55వ అంతర్జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలలో భాగంగా వివిధ ఈవెంట్లలో విజయం సాధించిన విద్యార్థులకు లైబ్రేరియన్ రాజబాబు ఆధ్వర్యంలో బహు మతులు ప్రధానం శనివారం స్థానిక జడ్పిఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి పర్వీన్‌భాను మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశ ాలనే కాకుండా తరచూ గ్రంథాలయాలను సందర్శించి జనరల్ నాలెడ్జ్, వార్తా పత్రికలు, కాంపీటీషన్ పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలన్నారు. తరచూ పుస్తక పఠనం వల్ల మేధోసంపత్తి పెంపొందుతుందన్నారు. అనంతరం కబడ్డీ, వ్యాసరచన, వక్తృత్వ, మ్యూజికల్ చైర్, రన్నింగ్ రేస్ తదితర పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు తుమ్మల షామీర్‌బాష, వార్డు సభ్యులు జానీబాష, షబ్బీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న ఎంపిపి

గ్రంథాలయాలు పాఠకుని జీవిత రూపు రేఖలు మారుస్తాయి

మాట్లాతున్న ప్రధానో పాధ్యాయులు సురేష్‌బాబు

తలుపుల, నవంబర్ 19,ప్రభాతవార్త:

గ్రంథాలయాలు పాఠకుని జీవిత రూపు రేఖలు మారుసాయని తలు పుల ప్రభుతవ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే గ్రంథాలయ వారోత్సవాల్లో బాగంగా శనివారం మహిళల దిశ చట్టంపై అవగాహన కల్పి ంచారు. నేడు ఆధునిక యుగంలో యువతకు సెల్‌ఫోన్‌లు ప్రభావితం చేస్తున్నా,పుస్తక పఠనం ద్వారా చాలా విజ్ఞానాన్ని పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాదికారిని కమల మాట్లాడుతూ ఈ గ్రంథాలయం నందు దాదాపు 10వేల పుస్తకాలున్నాయని,వీటి ద్వారా ఎంతో జ్ఞానాన్ని పొందవచ్చన్నా రు.మన పూర్వీకులు మేధావులు,శాస్త్రవేత్తలు,తరతరాలుగా సంపాదించిన అనుభవాలు,ఆలోచనలు గ్రంథాలయాల్లో పొందుపరిచారు.అవి నేటి పాఠకులకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు.

వడ్డెర సంఘం ఆధ్వర్యంలో 21న కార్తీకమాస వనభోజనాలు

మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 19, ప్రభాతవార్త : కార్తీకమాస వనభోజనాల మహోత్సవంలో భాగంగా ఈ నెల 21(సోమవారం)న వడ్డెర కుల బంధువుల ఆత్మీయ సమ్మెళనం నిర్వహిస్తున్నట్లు మండల వడ్డెర సంఘం నాయకులు తెలి పారు. స్థానిక అభయాంజనే య స్వామి ఆలయం వద్ద శనివారం విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ ఉమారాజు, ఓసిసిసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నప్పయ్య, ఎంపిటిసి గంగులప్ప, ఉపసర్పంచ్ నారాయణ, డీలర్ శ్రీని వాసులు, రామాంజినేయులు మాట్లాడుతూ 21న వంచిరెడ్డిపల్లి సమీపంలోని అడ్వకేట్ క్రిష్ణారెడ్డి తోటలో పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న వడ్డెర సోదరులు, కుల బంధువులతో వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తు న్నామ న్నారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారన్నారు. కనుక నియోజకవర్గంలో వడ్డెర కులస్తులు అందరూ తప్పక హజరు కావాలనివారు కోరారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

యల్లనూరు, నవంబర్ 19 ప్రభాతవార్త

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ స్కూల్, కెజిబివి స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు ఇదివరకే వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థు లకు జెడ్‌పిహెచ్ స్కూల్‌లో హెచ్ఎం మనోహర్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ఉపాధ్యా యురాలు ఉమాదేవి, జెడ్‌పిహెచ్ స్కూల్ ఉపాధ్యాయులు ఆదెప్ప, ఎఎస్‌కె నాయుడు, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థికి బహుమతి అందచేస్తున్న దృశ్యం

వికలాంగుల ఫించన్లు పరిశీలించిన ఎంపిడిఓ

పుట్లూరు, నవంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని అర్కటివేముల గ్రామంలో శనివారం వికలాంగుల ఫించన్లను ఎంపిడిఓ యోగానందరెడ్డి పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో వికలాంగుల పెన్షన్లు పరిశీలన చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఎంత మందికి వికలాంగుల ఫించన్లు వస్తున్నాయి, వారికి పుట్టుకతో నుండి వస్తోందా లేక మధ్యలో వచ్చిందా అన్న వాటిపై ఎంపిడిఓ ఆరా తీశారు.

వికలాంగుల పెన్షన్లు పరిశీలిస్తున్న ఎంపిడిఓ

శ్రీఆంజనేయస్వామికి పంచామృతాభిషేకాలు

యల్లనూరు, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీఆంజనే యస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం చివరి శనివారాన్ని పురస్కరించు కుని ఆయా ఆలయాల్లో ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

శ్రీఆంజనేయ స్వామిని అలంకరించిన దృశ్యం

విబూది, గంధం అలంకారంలో పరమేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారు విబూది, గంధం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మ, చక్రిసాయిములు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని విబూది, గంధంతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజే శ్వరిదేవి అమ్మ వారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శి ంచుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు.

శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్‌మెంట్‌పై అవగాహన సదస్సు

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థు లకు ఉద్యోగాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ఫణీంద్ర కుమార్ ముఖ్యఅతిథిగా హాజ ంయ్యారు. ఐటి విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎలా సమర్థులు కావాలో ఎలా సంసిద్ధం కావాలన్న విషయాలను తెలియచేశారు. ఇందులో ముఖ్యంగా బయోడేటాపై అవగాహన, నూతన అంశాలపై అవగాహన, ఇంగ్లీష్ భాషపై పట్టు, మరియు సాఫ్ట్‌వేర్ సంస్థల్లో వర్కింగ్ ఎన్విరాల్‌మెంట్ తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి తృతీయ, నాల్గవ సంవత్సరం విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు ఎంతో ఇష్టంగా వారితో తమ ఉద్దేశాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఈవి సుబ్బారెడ్డి తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి భవిష్యత్తులో విద్యార్థులను ఉత్తేజపరుస్తామని డిఒఎ నటం ాజేశ్వర్‌రెడ్డి తెలి పారు. ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థులకు నైపుణ్యం పెరిగి తమ లక్ష్యాన్ని సులభంగా చేరుకుంటారని కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి తెలిపారు.

వాహనాల వేలం

వేలంనిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, నవంబర్ 19 ప్రభాతవార్త

మండలంలో అక్రమంగా మద ్యం, నాటుసారా తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు శనివారం జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు పుట్టపర్తి ఎస్‌డిపిఓ డాక్టర్ టిడి యశ్వంత్ ఉత్తర్వుల మేరకు పెనుకొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఇందులో 35 మోటర్‌సైకిళ్లు, ఒక ఆటోకు వేలం నిర్వహించగా 4,75,200 రూపాయలు జిఎస్‌టితో కలిపి ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనకల్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ జయనాథ్‌రెడ్డి, నల్లమాడ సిఐ నిరంజన్‌రెడ్డి, అమడగూరు ఎస్ఐ వెంకటనారాయణ, ఎఎస్ఐ మద్దిలేటి, సిబ్బంది సుధాకర్, కానిస్టేబుళ్లు విజయకుమార్, వెంకటరమేష్, విజయభాస్కర్, భార్గవ్, చంద్రహాస్‌లు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా కంటివైద్యశిబిరం

యాడికి, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద ్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని వృద్ధులు, కంటి సమస్యలు వున్న వారు ఈ కంటివైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాగ్దేవి యాజమాన్యం తెలిపింది.

సిపిఐ జోక్యంతో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట

మాట్లాడుతున్న సిపిఐ కార్యదర్శి రంగయ్య

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 19 ప్రభాతవార్త

సిపిఐ జోక్యంతోనే అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేశామని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సిపిఐ కాలనీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపప్పూరు మండలం పెద్దపప్పూరు పంచాయతీలోని పాఠశాల, దేవాలయం సమీపంలో పెన్నానది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ వుంటే సిపిఐ జోక్యం చేసుకుని ధర్నాలు, వినతిపత్రాలు అధికారులకు అందించారు. అలాగే శుక్రవారం భూగర్భగనులశాఖ కార్యాలయం ఎదుట సిపిఐ కార్యదర్శి జాఫర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామన్నారు. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటామన్నారు. దీంతో అధికారులు స్పందించి వెంటనే అక్రమ ఇసుక రవాణాను నిలుపుదల చేశారు. సిపిఐ పార్టీ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసి వాటి పరిష్కారం అయ్యే విధంగా పోరాటం చేయడమే సిపిఐ సిద్దాంతమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్య, పెద్దపప్పూరు మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆదినారాయణ పాల్గొన్నారు.

కేశఖండన కార్యక్రమానికి హాజరైన భోగాతి నారాయణరెడ్డి

కేశఖండన కార్యక్రమానికి హాజరైన భోగాతి నారాయణరెడ్డి

యల్లనూరు, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన శనగల ఆదిలక్ష్మమ్మ, శనగల రామ్మూర్తి మనవడు గగన్‌రితిక్‌సాయి కేశఖండన కార్యక్రమానికి వైకాపా సీనియర్ నాయకులు, మాజీమార్కెట్‌యార్డుచైర్మన్ భోగాతి నారాయణరెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. తొండపాడు శ్రీరంగనాథస్వామి దేవస్థానంలో ఈ కేశఖండన కార్యక్రమం జరిగింది. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు వున్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు అందరూ సహకారం అందించాలి

- సిడిపిఓ వరలక్ష్మి, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ శ్రీనివాసులు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 19, ప్రభాతవార్త : నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారి హక్కులను పరిరక్షించడానికి అందరూ తమవంతుగా సహయ సహకారాలు అందించాలని ఐసిడిఎస్ పడమర శాఖ సిడిపిఓ వర లక్ష్మి, ప్రజాసేవా సమాజ్ చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ శ్రీనివాస నాయుడు తెలి పారు. ఇందులో భాగంగా స్థానిక సచివాలయంలో శనివారం బాలల హక్కు ల వారోత్సవాలలో భాగంగా సచివాలయ, అంగన్‌వాడీ సిబ్బందితో సమావే శాన్ని నిర్వహించారు. ప్రస్తు తం గ్రామీణ ప్రాంతాలలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ నడుంబిగించాలన్నారు. బాల్యవివాహాలు చేసే సమయంలో తల్లిదండ్రులు ఆధార్‌కార్డులలో వయసు మార్పును చేస్తున్నారని అట్టివారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రధానంగా బాలలను కార్మికులుగా పనిచేయించుకోవడం, బాల్యవివాహాలను ప్రోత్స హించడం వంటి వాటిని అమలు చేసే సమయంలో ఉచిత టోల్‌ఫ్రీ నెంబర్ 100 లేదా 1098 నెంబర్లకు హుటాహుటిన సమాచారం అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ గోవిందు, పంచాయితీ కార్యదర్శులు ప్రకాష్‌రెడ్డి, రామలింగారెడ్డి, సూపర్‌వైజర్ జయమ్మ, చైల్డ్‌లైన్ సిబ్బంది మధు, ఆంజనేయులు, వార్డు సభ్యుడు జానీబాష, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఓ వరలక్ష్మి

దిశ చట్టంపై విద్యార్థులకు అవగాహన

గ్రంథాలయ సభ్యత్వం తీసుకున్న విద్యార్థులు

యాడికి, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాల యంలో శనివారం గ్రంథాలయ అధికారి మధుసూదన్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు దిశ చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలల్లో భాగంగా శనివారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి ఉత్సవా లను అధికారులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. దిశ చట్టం గురించి, ఇందిరాగాంధీ గురించి వక్తలు విద్యార్థులకు తెలియచేశారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని వాటి నుండి ప్రతి విద్యార్థి జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. సభ్యత్వం తీసుకుని నిత్యం పుస్తకాలు అభ్యసన చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలిశెట్టి, లారెన్స్‌బాబు, లోకేశ్వరి, జయరాం, నరేష్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కలిసికట్టుగా శ్రమిద్దాం

-సభ్యులుకానివిరిదే సభలో హవా -సభలో నిలకడగాకూర్చోని అధికారులు

-అంగన్‌వాడి పర్యావేక్షణపై మండిపడ్డ సభ్యులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

అధికారులు మధ్యలోనే పోవడంతో కాళీగా వున్న కుర్చీలు

బ్రహ్మసముద్రం నవంబర్ 19 ప్రభాతవార్త,

మండల అభివృద్ధికి కలిసికట్టుగా శ్రమిద్దామని ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి అన్నారు. ఎంపిడీఓ వెంకట్‌నాయుడు అధ్వర్యంలో మండల సాదారణసర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధిపై ప్రజలకు అందించాల్సిన సేవలు గ్రామాభివృద్ధిపై సమగ్రంగా అన్నిశాకల అదికారులు, ప్రజాప్రతినిధులు గౌరవ సభ్యులు కలిసి చర్చించి మండల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించారు. మండలంలోని రహదారుల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు ఐదుకల్లు నుండి బ్రహ్మసముద్రం వరకువున్న రహదారిని అర్‌అండ్‌బి కింద పంచాయితీరాజ్‌నుండి బదిలీ చేసినట్టు అధికారులు తెలిపారు త్వరలో రహదారి నిర్మాణానికి ప్రపోజల్ పంపుతామని అధికారులు తెలిపారు వేదావతి నదిలో రోడ్డు కోతకు గురైనదానికి 40 లక్షలతో మరమ్మత్తులకు టెండర్‌లు పిలిచామని అధికారులు తెలిపారు.అంగన్‌వాడి సీడిపిఓ వనజాఅక్కమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడి సెంటర్‌ల నిర్వహణపై చెప్పగా సభ్యులు అంగన్‌వాడి సెంటర్‌లలో కోడిగుడ్లు,బియ్యం పక్కదారి పడుతున్నట్టు సభాదృష్టికి తీసుకురాగా అంగన్‌వాడిలపై పర్యావేక్షణ కరువయిందని మండిపడ్డారు.మండలంలోని వేపులపర్తి,బ్రహ్మసముద్రంకు జూనియర్ కాలేజ్‌ను మంజూరయ్యేలా ప్రపోజల్ పంపాలని సూచించారు. ఎంఆర్‌ఓ బాలకిషన్ మాట్లాడుతూ సమగ్రభూసర్వే కార్యక్రమంను ప్రతిరైతూ దగ్గరుండి చేయించుకోవాలని శరవేగంగా జరిగే భూములు రీసర్వేలో రైతులు తమతమ భూములను సరిచూసకోవాలని సూచించారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు,గౌరవసభ్యులు కాకుండా వారి కుటుంభంలోని వ్యక్తులు పాల్గోనడంపై గందరగోళం నెలకోంది సభ్యులనే సభలో వుంచి మిగతావారికి ప్రవేశం లేకుండా చూడాల్సిన అధికారులు చోధ్యంచూస్తున్నారు సభ్యలు కానివారే సభలో అధికారులను నిలదీస్తున్నారు మండలాభివృద్ధిపై చర్చించిల్సిన సభను తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.దీనికితోడు సభజరుగుతున్న సమయంలోనే సభలో అధికారులు ఎవరికివారు అన్నట్టుగా వెళ్ళిపోవడంతో కాళీకుర్చీలతో సభ నిర్వహించారు

ఘనంగా జాతీయ గ్రథాలయ వారోత్సవాలు

బహుమతులు అందిస్తున్న దృశ్యం

బెళుగుప్ప నవంబర్ 19 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని తగ్గుపర్తి,బెళుగుప్పలో 55వ జాతీయ గ్రథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.శనివారం రోజున గ్రథాలయ అధికారి ప్రతాప్‌రెడ్డి,పురుషోత్తం కేజిబీవి విధ్యర్థులకు ఉన్నత పాఠశాల విధ్యార్థులతో వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రదానోపాధ్యాయురాలు స్వర్ణరాజు బహుమతులు పంపిణీచేశారు ఈ కార్యక్రమంలో యస్ఓ వరలక్ష్మీ,శ్రీనివాసులు తదితరులు పాల్గోన్నారు

వివరాలు చూపకుండా రూ.63.44 లక్షల నిధుల వినియోగానికి ప్రతిపాదనలా..?!

-వాడీవేడీగా కొనసాగిన మేజర్ పంచాయతీ సాధారణ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్, హాజరైన వార్డు సభ్యులు

ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇదివరకు జరిగిన వివిధ అభివృద్ధి పనులకు సబంధించి అజెండాలో ఎలాంటి వివరాలు, పనుల ప్రస్తావన లేకుండా 63,44,999 రూపాయలు బిల్లులు చెల్లించడానికి పంచాయతీ సమావేశం అజెండాలో 10వ అంశంగా పొందుపర్చడంపై వార్డు సభ్యులు పలువురు అభ్యంతరం తెలిపారు. పప్పులు, బెల్లాలు పంచినట్లు తమకు ఎలాంటి వివరాలు తెలియజేయకుండా నిధులు ఎలా వినియోగిస్తారని నిలదీశారు. ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో శనివారం జరుగగా ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, వార్డు సభ్యులు హాజరయ్యారు. అరకోటి రూపాయలకుపైగా నిధులను ఖర్చు పెడుతున్నపుడు సభ్యులకు వాటి వివరాలు ఎందుకు తెలియజేయరని వార్డు సభ్యుడు రామాంజినేయులు ప్రశ్నించగా ఇదివరకే 11 లక్షల రూపాయల నిధులను కమీషనర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్ కార్మికులకు 6 నెలల జీతం చెల్లించామని మిగిలిన 52 లక్షలకు సంబంధించి ఎంబుక్‌ల మేరకు ఎఫ్‌ఎఫ్‌సీ నిధుల నుండి బిల్లులు చెల్లిస్తున్నామని కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ చెప్పడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఏడాది క్రితం బోర్లువేసి వదిలేశారని వాటికి ఇప్పటివరకు ట్యాంక్, మోటార్లు ఎందుకు ఏర్పాటు చేయలేదని సభ్యులు అడుగగా నిధుల కొరతతో ఏర్పాటు చేయలేదని త్వరలోనే ఏర్పాటు చేస్తామని సర్పంచ్ చెప్పుకొచ్చారు.

సమావేశంలో బళ్లారి బైపాస్‌లోని జాతీయ రహదారిలోగల విద్యుత్ దీపాల నిర్వహణ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టడానికి, పట్టణంలోని ప్రధాన కూడలిలో హైమాస్క్ దీపములు ఏర్పాటు అంశాలను సభ్యులు ఆమోదించారు. కాగా ఈ సమావేశంలో కాంట్రాక్టు సిబ్బంది, మినిమమ్ టైం స్కేల్ సిబ్బంది, శానిటేషన్ కూలీలు వేతనాలు 21,22,299 రూపాయలు, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించి డీజిల్ బిల్లు 1,37,711 రూపాయలు, జేసీబీ పనుల బిల్లు 58,150 రూపాయలు చెల్లింపులకు ఆమోదించారు. కాగా సమావేశం మినిట్స్ రాయకపోవడంపై దుమారం చెలరేగగా తమ అభ్యంతరాలు ఎందుకు రికార్డుల్లో నమోదు చేయరని మినిట్స్ రాయకుండా సమావేశం నిర్వహించడం ఎందకని అన్నీ మీరే నిర్ణయాలు తీసుకోండని పలువురు సభ్యులు నిలదీశారు. దీంతో కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ మినిట్స్ కూడా తీర్మాణం పుస్తకంలోనే రాస్తున్నామని చెప్పడంతో ఆశ్చర్యపోవడం సభ్యుల వంతైంది.

21న ఆమిద్యాలలో స్కూల్ గేమ్స్ ఖోఖో జిల్లా జట్ల ఎంపిక

-ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు రవికుమార్, అంజన్న

ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 21వ తేదీన సోమవారం ఉదయం 11 గంటల నుండి ఆర్‌ఐఈ భానుమూర్తి ఆదేశాల మేరకు స్కూల్ గేమ్స్ ఖోఖో అండర్-14, 17 బాల బాలికల జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమాలు జరుగుతాయని అనంతపురం ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రవికుమార్, సత్యసాయి జిల్లా కార్యదర్శి అంజన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ మంజుల, ఫిజికల్ డైరెక్టర్ మారుతీ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి 14 నియోజకవర్గాల్లోని ఖోఖో బాలబాలికల జట్లకు సంబంధించిన 750 మంది క్రీడాకారులు ఎంపికలో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులకు భోజనం, వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని పాఠశాల అధికారులు తెలిపారు.

ఘనంగా వీర నారీ మణుల జయింతి

వీరనారుల జయంతి వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

డి.హిరేహాళ్ నవంబరు 19 ప్రభాతవార్త

ఆంగ్లేయల పాలనకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన వీరనారి ఒకరైతే రాజకీ చాణిక్యురాలిగా పాలన సాగించి దేశ ప్రజల మన్ననలు అందుకున్న నారీమణి మరొకరని ఈ ఇద్దరి జయంతి ఒకరోజు జరుపు కోవడం ఎంతో గర్వకారణమని వక్తులు పిలునిచ్చారు. శనివారం డి.హిరేహాళ్ మండలం హొసగుడ్డం ప్రాథమికోన్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యా కమిటి సభ్యులు, ఉపాధ్యా బృందం, విద్యార్థుల మధ్య వీర నారీ మణులైన ఝాన్సిలక్ష్మీబాయి, మనదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీల జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వక్తృత్వ, డ్రాయింగ్, పాటలు పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు విద్యా కమిటి ఛైర్మెన్ ఉమేష్ బహుమతులు, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, అశ్వర్థప్ప, రామకృష్ణయ్య, పార్వతి, సునీత, విద్యా కమిటీ సభ్యులు ఎరిస్వామి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి వైస్ఎఆర్ ఆర్థిక చేయూత

వైయస్ఆర్ భీమా అందజేస్తున్న సర్పంచ్

రాయదుర్గం రూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని జంజూరంపల్లి సచివాయల పరిధిలోని రేకుల కుంట గ్రామంలో డయాబెటిస్ వ్యాధితో అనంతపురం గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కురుబ మల్లికార్జున మృతి చెందాడు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్‌ఆర్ బీమా పథకంలో భాగంగా బినామి అయిన భార్య కె. ధనలక్ష్మికి రూ. 10 వేలు తక్షణ సాయం కింద సర్పంచ్ ఎరిస్వామి ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విద్యావతి, పంచాయతీ కర్యాదర్శి ప్రకాష్, సంక్షేమ విద్యాసహాయకులు అమరావతి బాబు, వైసీపీ నాయులు సీతారంరెడ్డి, లాలుస్వామి, కృష్ణారెడ్డి, వార్డు మెంబర్ గోవిందు, వాలంటీర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పియంఏవై పై లబ్దిదారులతో సమావేశం

అవగాహన కల్పిస్తున్న అధికారులు

రాయదుర్గం రూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త

రాయదుర్గం రూరల్ పరిధిలోని బిఎన్ హళ్లి గ్రామంలో హౌసింగ్ దినోత్సవం సందర్భంగా శనివారం తహశీల్దార్ మారుతి, ఎంపిడిఓ కొండయ , ఈవోఆర్డి ప్రధాన మంత్రి అవాజ్ యోజన కింద ఇళ్లు మంజూరుపై లబ్దిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి అవాజ్ యజన పథకం కింద మంజూరు అయిన గృహ నిర్మాణాలు ఏవిధంగా నిర్మించుకోవాలని అన్న అంశాలపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్‌ఇన్సి స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

విడపనకల్లు, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు దిశ చట్టంపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమామోహన్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎంఎల్ మోహన్‌రెడ్డిలు మహిళాభ్యుదయం, విద్యార్థినిల బాధ్యత తెలియచేస్తూ చైతన్యపరిచారు. వైస్ ఎంపిపి కరణం పుష్పలత మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి బావి తరాలకు బాటలు వేసేవారని భవిష్యత్తును బంగారు బాటగా మలచుకోవాలన్నారు. ఎంఇఒ ప్రభావతమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు సెల్‌ఫోన్లకు దూరంగా వుండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలియచేశారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు, జెడ్‌పిటిసి హనుమంతు, మండల నాయకులు భరత్‌రెడ్డి, దేశాయ్ సిద్ధార్థ్, సుంకన్న, గిరి, గ్రామ సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఎంఎల్‌సి ఫోకస్..

-నేరుగా సమస్యలు వినేందుకు పరిష్కారవేదిక ప్రారంభం

సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌సి ఇక్బాల్

హిందూపురం, నవంబర్ 19 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్‌ఇక్బాల్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజాసమస్యల పరిష్కారవేదిక పేరుతో తన క్యాంపు కార్యాలయం నుండి ఆయన శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రజలు పార్టీలకు అతీతంగా నేరుగా తనను సంప్రదించి సమస్యలు తెలిపేందుకు నియోజకవర్గంలో అందుబాటులో వున్న రోజుల్లో ప్రతి ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు పరిష్కారవేదిక నిర్వహిస్తామని ప్రజలు సమస్యలను నేరుగా తమకు తెలియచేయవచ్చని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మొదటి రోజు పలువురు ఎంఎల్‌సిని కలిసి సమస్యలు వివరించారు.

కర్నాటక మద్యం స్వాధీనం : ముగ్గురు అరెస్ట్

గుత్తి, నవంబర్ 19 ప్రభాతవార్త

నిందితులను అరెస్ట్ చేసిన దృశ్యం

కర్నాటక నుండి కర్నూల్ జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు సెబ్ సిఐ వర లక్ష్మి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె గ్రామానికి చెందిన రామాంజి నేయులు, మల్లికార్జునతో పాటు మరో వ్యక్తి లక్ష 30 వేల రూపాయల విలువైన 40 బాక్సుల మద్యాన్ని తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు వారికి టోల్‌ప్లాజా సమీపంలో అరెస్ట్ చేశామని ఆమె వివరించారు. నిందితులను కోర్టుకు హాజరు పర్చగా రిమాండ్‌కు అదేశించారన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి అనూహ్యస్పందన

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 19 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని పెన్నర్ల కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి అనూహ్యస్పందన కానవచ్చింది. నంద్యాలకు చెందిన శాంతిరామ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పెన్నర్లకు కంటి, గుండె సంబంధించిన వ్యాధులకు వైద్యనిపుణులు బొబ్బుయాదవ్, సంగీత, నిర్మల, ప్రసన్న, సాయి, తిమ్మప్పల బృందం ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. దాదాపు వంద మంది పెన్నర్లు, ప్రజలు వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అబూబకర్, కార్యదర్శి రామ్మోహన్, లక్ష్మినారాయణరెడ్డి, స్వర్ణాంభ, జెన్నే కుళ్లాయిబాబు పాల్గొన్నారు.

సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న గోవిందు

గుంతకల్లు టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

ఈ నెల 21న అనంతపురం జిల్లా కార్యాయలంలో నిర్వహించనున్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన నిర్వహించిన జనరల్‌బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కౌన్సిల్ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరుకానున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నర ఏళ్లు అయినా విభజన ప్రత్యామ్నాయ హామీలు సాధించడంలో విఫలమైందన్నారు. రైతుల సమస్యలను విస్మరిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తోందని వారు విమర్శించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, మండల కార్యదర్శి రామురాయల్, నాయకులు కుళ్లాయప్ప, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న హెచ్ఎల్‌సీ బిడ్జీను పరిశీలించిన అధికారులు

ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంవద్ద హెచ్ఎల్‌సీ కాలువపైగల శిథిలావస్థలోవున్న బిడ్జీను హెచ్ఎల్‌సీ డీఈఈ గోపాల్‌నాయక్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. బిడ్జీ కట్టడాలు కూలిపోతున్న వైనాన్ని గమనించారు. 'వార్త'లో ఈనెల 18వ తేదీన 'రాయంపల్లివద్ద ప్రమాదపుటంచున హెచ్ఎల్‌సీ బిడ్జీ' అన్న శీర్షకన ప్రత్యేక కథనం వెలువడటంతో అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు జి.ఎర్రిస్వామిరెడ్డి, జి.సురేంద్రరెడ్డి, సత్యనారాయణరెడ్డి, లాలుస్వామి, సుధాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, మృత్యుంజయ తదితరులు డీఈఈకు వినతిపత్రం అందజేశారు. 2017లో ఎస్ఎల్‌బీగావున్న బిడ్జీను బీఎల్‌బీగా మార్చారని కాని అది ప్రజలకు సౌకర్యవంతంగా లేకుండా పోయిందన్నారు. బిడ్జీ కోసం ఖర్చు పెట్టిన లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. దీంతో 4 గ్రామాల ప్రజలు పాత బిడ్జీపై నుండే రాకపోకలు సాగిస్తుండగా అది కూడా పూర్తిగా శిథిలమైందని ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని ఆలస్యం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వైభవంగా లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త

శ్రీవారి ప్రాకారోత్సవంలో పాల్గొన్న ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్, మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం కార్తీక దశమి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిన అనంతరం ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణలు నిర్వహించారు. వివిద ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు కొండపైన శ్రీవారిని కొండకింద ఉద్భవలక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి తలనీలాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకోగా భక్తులకు ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాలకు విచ్చేయండి

-మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను ఆహ్వానించిన ఆలయ ఛైర్మెన్, ఈఓ

శ్రీ సుబ్రమణ్యేరస్వామి షష్ఠి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను ఆహ్వానిస్తున్న ఆయన కమిటీ ఛైర్మెన్, ఈఓ తదితరులు

ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాలు ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతాయని ఉత్సవాలకు విచ్చేయాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు ఆలయ కమిటీ ఛైర్మెన్ యం.సి.కరిబసప్ప, కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య ఆహ్వానించారు. కమిటీ సభ్యులతోపాటు జిల్లా కేంద్రం అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ఆయన్ను సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.కె.సుబ్బలక్ష్మమ్మ, వేమన్న, శంకరయ్య తదితరులు ఉన్నారు.

గ్రంథాలయాలను వినియోగించుకోండి

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త

సెల్‌ఫోన్లతో కాలక్షేపం చేయకుండా గ్రంథాలయాలకు వచ్చి మంచి మంచి పుస్తకాలు చదివి భవిశత్తుకు బంగారు బాట వేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్ పర్సన్ ఎల్.యం.ఉమా మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వై.ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవం, వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల కార్యక్రమానికి ఛైర్ పర్సన్‌తోపాటు జిల్లా మాజీ ఛైర్మెన్ ఎల్.యం.మోహన్‌రెడ్డి, స్థానిక జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బహుమతుల ప్రధానోత్సవం అనంతరం జరిగిన కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ ఎల్.యం.ఉమా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సమయాన్ని వృధా చేయవద్దని గ్రంథాలయాల్లో అందుబాటులో ఉండే పుస్తకాలు చదువుకునేలా వారిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. గ్రంథాలయంలో వార్తా పత్రికలు, పురాణాలు, ఇతిహాలు, చరిత్ర పుస్తకాలతోపాటు వివిధ పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సెంట్రల్ హైస్కూల్ ఉపాధ్యాయులు పద్మజ, పీఈటీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి కాలువ సమస్యను పరిష్కరించండి

ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పట్టణంలోని డ్రైవర్స్, లక్ష్మి నరసింహ కాలనీల్లో మురుగునీటి కాలువ సమస్యను పరిష్కరించాలని మేజర్ గ్రామ పంచాయతీ 14వ వార్డు సభ్యుడు ముష్కీన్‌సాబ్ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. స్థానిక పంచముఖ ఆంజినేయస్వామి ఆలయం నుండి పెద్ద మురుగునీటి కాలువ ఎస్ఎల్ఎన్ కాలనీ చివరిలోగల చికెన్ సెంటర్ రవి ఇంటి వరకు ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడ 40 అడుగుల రోడ్డు ఆక్రమణకు గురై కేవలం 15 నుండి 20 అడుగులక కుచించుకుపోయిందని దీనివల్ల మురికినీరు మోత్తం ప్రధాన రోడ్డు మీదకు చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. రోడ్డు సర్వేచేసి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. డ్రైవర్స్ కాలనీ మధ్య వీధుల్లో మంచినీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని, అసంపూర్తిగావున్న సిమెంటు రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. డ్రైవర్స్ కాలనీ 40 అడుగుల మధ్య రోడ్డు స్థలంను కొందరు బంద్ చేయడంవల్ల రోడ్డు గుండా రాకపోకలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అక్కడ రాకపోకల కోసం రోడ్డు పక్కకు తిప్పి రోడ్డు మధ్యలోవున్న విద్యుత్ స్తంభాన్ని పక్కకు జరిపితే డ్రైవర్స్ కాలనీ హెడ్ ట్యాంక్ సిమెంట్ రోడ్డులోకి లింక్ కలిపి అక్కడ వరకు సిమెంటు రోడ్డు నిర్మాణం చేపడితే కొంతవరకు ఇబ్బందులు తొలగిపోతాయన్నారు.

పండ్లు, బ్రెడ్లు పంపిణీ

ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త

భారత దివంగత ప్రధాని ఇందిరా గాంధీ 115వ జయంతి వేడుకలు శనివారం ఉరవకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ నాయకులు స్థానిక 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ లౌకిక ప్రజాస్వామ్య సర్వసత్తాక సార్వభౌమ అధికార పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించి ప్రపంచ దేశాలు ప్రశంసించే విధంగా దేశాన్ని పాలించిన ధీరోదాత్త మహిళ ఇందిరాగాంధీ అని కొనియాడారు. నాడు ప్రతిపక్ష బీజేపీ అగ్రనేత వాజ్‌పేయి ఇందిరాగాంధీను దుర్గామాతగా అభివర్ణించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్

07ATP19_07ATP19.qxd 19-11-2022 PM 11:27 Page 1

ఓ యువతకు ఉత్తమ పౌరులుగా గ్రంథాలయాలు దోహదపడుతోంది

- గ్రంథాలయాధికారి పోలుగల్లు కమ్మన్నలు

గుంతకల్లు, నవంబర్ 19 ప్రభాతవార్త

యువతకు గ్రంథాలయాలు ఉత్తమ పౌరులుగా దోహదం చేసేందుకు ఎంతో ఉపకరిస్తుందని, సదరు గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గుంతకల్లు ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయ అధికారి పోలుగల్లు కమ్మన్న పిలుపునిచ్చారు. శనివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని ముఖ్యఅతిథులుగా టూటౌన్ ఎఎస్ఐ మంజుళ, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి, అనురాధలతో పాటు తెలుగు పండితురాలు జ్యోతి, సహ గ్రంథాలయ అధికారిణి హేమలత తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని, అప్పుడే సార్థకత ఉంటుందని, విద్యాలయాలకు ధీటుగా గ్రంథాలయాలు కూడా విద్యావంతులుగా సమర్థత చాటుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవడం అందరి కర్తవ్యంగా భావించాలన్నారు. ప్రస్తుతం మహిళల పట్ల యువతుల పట్ల జరుగుతున్న అక్రమాల పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం దిశ చట్టం అమలు చేయడం జరిగిందని, వారు సదరు చట్టం ద్వారా మహిళా సాధికారత సాధ్యమౌతుందన్న సత్యాన్ని గుర్తించాలన్నారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథులను సాంప్రదాయపద్ధతిన శాలువాలతో పూలమాలలతో ఆయన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రికార్డు అసిస్టెంట్ సి.రాము, ప్రభాకర్‌లతో పాటు ప్రభుత్వ విద్యాలయాలకు చెందిన ప్రధానోపాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

అతిథులను సత్కరిస్తున్న గ్రంథాలయాధికారి

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

- ఇందిరాగాంధీ చిత్రపటానికి ఘన నివాళులు

రాయదుర్గంటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ రాష్ట్ర పరిశీ చైర్మన్ శేషగిరిరావు గ్రంథాలయ శాఖ సంచాలకులు డా. ప్రసన్నకుమార్, అనంతపురం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎల్ఎం మోహన్‌రెడ్డి, జిల్లా సంస్థ కార్యదర్శి రమా ఆదేశాల మేరకు శనివారం రాయదుర్గం పట్టణంలో గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వారోత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినియర్ అడ్వకేట్ వసుంధర, ఉపాధ్యాయులు విచ్చేసి స్వర్గీయ భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు ఘనంగా నివాళులర్పించి ఆమె చేసిన సేవలను కొనియాడారు. నేటి ప్రపంచంలో యువతకు క్రమశిక్షణ గురించి దిశ యాప్ గురించి మహిళా సాధికార, చట్టాలు, యాక్టు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, తోపాటు బద్రినారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు సులోచనరాణి, శివగంగ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వారోత్సవాలలో మాట్లాడుతున్న దృశ్యం

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎన్నికైన గోరంట్ల విద్యార్థి

వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

గోరంట్ల, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి సాయి వాలీబాల్‌పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ శుక్రవారం హిందూపురం ఎంజిఎం క్రీడామైదానంలో జరిగిన అండర్-17 వాలీబాల్ పోటీల్లో గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి, ఆదినారాయణ, నాగమణి దంపతుల కుమారుడైన హర్షవర్ధన్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడని హెచ్ఎం తెలిపారు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

30 ద్విచక్రవాహనాలకు బహిరంగవేలం

-రూ.5,98,496 ఆదాయం

వేలం నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల, నవంబర్ 19 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్ ఆదేశాల మేరకు పెనుకొండ డిఎస్‌పి హుస్సేన్‌పీరా, సెబ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో సిఐ సుబ్బరాయుడు, సెబ్ సిఐ సుబ్బారెడ్డిలు శనివారం స్థానిక గోరంట్ల పోలీసుస్టేషన్ ఆవరణలో ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడి 35 మోటర్‌సైకిళ్లకు వేలంనిర్వహించగా 30 మోటర్‌సైకిళ్లు వేలంలో అమ్ముడుపోయినట్లు తెలిపారు. అందుకు వచ్చిన 5,07,200 రూపాయలు జిఎస్‌టి 91,296 కలిపి 5,98,496 రూపాయల ఆదాయం వచ్చినట్లు సిఐ తెలిపారు. ఈ వేలంలో ఎస్ఐ ఇక్బాల్‌బాష, బాబు, పోలీసుసిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

టిటిసి అభ్యర్థులకు లోయర్ గ్రేడ్ థియరీ పరీక్ష

కొత్తచెరువు, నవంబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో టిటిసి రెగ్యులర్ మరియు ఒక సారి ఫెయిల్ అయిన ప్రైవేటు అభ్యర్థులకు లోయర్ గ్రేడ్ థియరీ పరీక్షను నవంబర్ 27న ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 04:30 గంటలకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం, కడప, విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, వైఎస్ఆర్ జిల్లాల్లో ఏర్పాటు చేసిన 9 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. తదుపరి సమాచారం కొరకు వెబ్‌సైట్ నందు వివరాలు ఉంచబడ్డాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్‌టికెట్‌తో పాటు, ప్రభుత్వం జారీ చేసిన పాస్‌పోర్టు/ఆధార్ కార్డు/ఓటర్ఐడి/ డ్రైవింగ్ లైసెన్స్‌లలో ఏదో ఒక పోటో గుర్తింపు కార్డుతో పరీక్షకు హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షమ్మ తెలియజేశారు.

సీయం జగన్ అవినీతి పాలనపై విద్యార్థులు కీల పాత్ర వహించాలి

విద్యార్థులతో సమావేశమైన దృశ్యం

రాయదుర్గం టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త)

సియం జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి అక్రమ దుర్మార్గ పాలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి విద్యార్థులు కీల పాత్ర వహించాలని పట్టణ అధ్యక్షులు నాగరాజు పిలుపు నిచ్చారు. శనివారం రాయదుర్గం పట్టణంలో రాయల్ కాలేజీలో విద్యార్థులతో సమావేశం అయ్యారు. టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా కె. విశ్వనాథ్, ఉపాధ్యక్షులుగా భాను ప్రకాష్, లలిత, సిందుజ, ప్రధాన కార్యదర్శిగా రాఘవేంద్రలను ఎన్నుకొన్నారు. వసతి దీవెన కింద విద్యార్థులకు రావాల్సిన నిధులు స్కాలర్ షిప్‌లపై టిఎన్ఎస్ఎఫ్ విభాగం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయల్ కళాశాల కరస్పాడెంట్ బండి సుధాకర్, రాస్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి భరత్, జిల్లా బిసి సెల్ కార్యదర్శి భజంత్రీ కృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లి, నియోజకవర్గ తెలుగు యువత కమిటీ సభ్యులు బట్టి తిప్పేస్వామి దాసరి సత్తి, ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి పోలీసుల ఆర్థికసాయం

విడపనకల్లు, నవంబర్ 19 ప్రభాతవార్త

ఆర్థిక సాయం చేస్తున్న పోలీసులు

హవళిగి గ్రామానికి చెందిన నిరుపేదరాలు కురుబ మల్లమ్మ ప్రమాదంలో కాలు విరిగి నడవలేని స్థితిలో వుందని ఆమె స్థితిగతులు తెలుసుకున్న ఎస్ఐ రామచంద్రయ్య, సిబ్బంది రజాక్, చంద్రశేఖర్‌లు వెంటనే స్పందించి బాధితురాలి ఇంటికి వెళ్లి పరామర్శించి 8 వేల రూపాయల నగదు అంద చేశారు. ఇకమీదట ఏమైనా సహాయం కావాలన్న పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని ఆమెకు మనోధైర్యం నింపారు. ప్రజల సంక్షేమమేపోలీసుల ధ్యేయమని నిరుపేదరాలు మల్లమ్మ పరిస్థితి చాలా దయనీయంగా వుందని ప్రతి ఒక్కరు మానవతాదృక్పథంతో ఆమె కుటుంబానికి చేయూతనందించాలని కోరారు.

పోలీసుల వాహనాల తనిఖీ

విడపనకల్లు, నవంబర్ 19 ప్రభాతవార్త

వాహనాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

జాతీయ రహదారి మార్గంలో స్థానిక ఎస్ఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. స్థానిక గుంతకల్లు రోడ్డు జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. వాహనదా రుల వద్ద రికార్డులు పరిశీలించారు. రికార్డులు లేని వారు, హెల్మెట్ ధరించని వారి వద్ద అపరాధ రుసుము వసూలు చేశారు. అలాగే డ్రంగ్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టి వాహనదారులు మద్యం సేవించారా లేదా అన్న దానిపై తనిఖీ చేశారు. మద్యం, గుట్కా అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్ఐ తెలిపారు.

వాహనాల వేలం

అమడగూరు, నవంబర్ 19 ప్రభాతవార్త

వేలం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలో అక్రమంగా మద్యం, నాటు సారా తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు శనివారం జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు పుట్టపర్తి ఎస్‌డిపిఒ డాక్టర్ టిడి యశ్వంత్ ఉత్తర్వుల మేరకు పెనుకొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఇందులో 35 మోటర్‌సైకిళ్లు, ఒక ఆటోకు వేలం నిర్వహించగా 4,75,200 రూపాయలు జిఎస్‌టితో కలిపి ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనకల్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ జయనాథ్‌రెడ్డి, నల్లమాడ సిఐ నిరంజన్‌రెడ్డి, అమడగూరు ఎస్ఐ వెంకట నారాయణ, ఎఎస్ఐ మద్దిలేటి, సిబ్బంది సుధాకర్, కానిస్టేబుళ్లు విజయకుమార్, వెంకటరమేష్, విజయభాస్కర్, భార్గవ్, చంద్రహాస్‌లు పాల్గొన్నారు.

భూ పంపిణీలో పేదలకు న్యాయం చేయండి

ఆర్ఐకు వినతీపత్రం అందజేస్తున్న యంఆర్‌పిఎస్ నాయకులు

తనకల్లు, నవంబర్ 19, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ పంపిణీ కార్యక్రమంలో నిరుపేదలకు న్యాయం చేయండంటూ తనకల్లు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మండల యంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు గంగరాజు మాట్లాడుతూ తనకల్లు మండలంలో నిరుపేదలైన దళితులు ఎక్కువగా ఉన్నారని, వీరిలో భూపంపిణీ కార్యక్రమానికి అర్హత కలిగిన వారిని గుర్తించి మండలంలో ఎక్కడైనా ప్రభుత్వం భూములు ఉంటే వారికి మంజూరు చేయాలన్నారు. యంఆర్‌పిఎస్ పార్టీ తరుపున పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్, గౌరవ అధ్యక్షులు పారేసు, ప్రచార కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు కొండయ్య, నల్లప్ప, కార్యవర్గ సభ్యులు ఆనంద్‌బాబు, జమ్ము రామచంద్ర, శివన్న పాల్గొన్నారు.

శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయ ఈఓగా సి.రామాంజినేయులు

నల్లచెరువు, నవంబర్ 19, ప్రభాతవార్త:

దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు మండల పరిధిలోని శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నూతన ఆలయ ఈఓగా సి. రామాంజినేయులు శనివారం బాధ్యతలు చేపట్టడం జరిగింది. కార్తికమాసం శనివారం సందర్భంగా నూతన ఆలయ ఈఓ స్వామివారిని దర్శించుకొని బాధ్యతలు చపట్టడం జరిగింది.

నూతన ఈఓ సి.రామాంజినేయుల ఫైల్‌ఫోటో ←

నేడు బీజేపీ ఎస్టీ మోర్చా బృహత్ సమావేశం

- జాతీయ బీజేపీ అధ్యక్షుడు జె.పి.నడ్డా, సీఎం బసవరాజబొమ్మైల రాక..... శ్రీరాములు నేతృత్వంలో భారీ వేదిక సిద్ధం

బళ్లారిలో జరిగే బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్రస్థాయి భారీ సమావేశానికి సిద్ధం చేసిన వేదికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, రాష్ట్ర బీజేపీ నాయకులు

బళ్లారి, నవంబర్ 19, ప్రభాతవార్త

బీజేపీ ఎస్టీవర్గాల మోర్చా నవశక్తి సమావేశం పేరిట బృహత్ సభ ఆదివారంనాడు నగరంలో జరగనున్నది. స్థానిక టీబీ శానిటోరియం సమీపంలో ఖాళీ మైదానంలో ఇందుకోసం బృహత్ వేదికను నిర్మించారు. ఇందుకోసం జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి బి.శ్రీరాములు, స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, జిల్లా బీజేపీ నాయకులు వారం రోజులుగా మైదానంలో వేదికను సిద్ధం చేసే ఏర్పాట్లలో నిమగ్నమై పర్యవేక్షణ జరిపారు. ఈ సభకు బళ్లారి, విజయనగర, కొప్పళ, రాయచూరు, చిత్రదుర్గ, గుల్బర్గా, కలబుర్గి, బెంగళూరు, మైసూరు, తుమ్మకూరు జిల్లాల నుంచి సుమారు 8 లక్షల నుంచి 10 లక్షల మంది వరకు బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, రాష్ట్ర, జాతీయ నాయకులు పాల్గొంటారని పత్రికాగోష్ఠిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు తెలిపారు. ఆదివారంనాడు సభలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, జాతీయ ప్రధాన కార్యదర్శి, కర్ణాటక ఇన్‌చార్జి అరుణ్‌సింగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి సి.టి.రవి, రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజబొమ్మై, మాజీ సీఎం బి.ఎస్.యడియూరప్ప, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధరాజు తదితర నాయకులు, ఆయా జిల్లాల బీజేపీ ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. ఈ బృహత్ సమావేశానికి లక్షల సంఖ్యలో జనం రానున్న నేపథ్యంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్ వ్యవస్థ, రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

బంగారు పతకం సాధించిన బుద్ధిమాంద్య విద్యార్థి

- బళ్లారికి కీర్తి తెచ్చిన యువ ఈతగాళ్లు

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న స్విమ్మింగ్ కోచ్ రజినిలక్క

బళ్లారి, నవంబర్19, ప్రభాతవార్త

బళ్లారికి చెందిన విద్యార్థులు ఈత పోటీల్లో అసమాన ప్రతిభ కనబరిచారు. పతకాలు సాధించారు. బళ్లారికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారు. శనివారంనాడు బళ్లారికి చెందిన ప్రముఖ స్విమ్మింగ్ కోచ్ రజినిలక్క పత్రికాగోష్ఠిలో ఈ విషయం తెలిపారు. వంద మీటర్ల ఫ్రీస్టైల్ పోటీల్లో బుద్ధిమాంద్యం గల విద్యార్థి సాయినిఖిల్ బంగారు పతకాన్ని సాధించి జాతీయస్థాయిలో రికార్డులు సృష్టించినట్లు పేర్కొన్నారు. ఇండియన్ నేషనల్ రికార్డులో 100 మీటర్ల ఫ్రీ స్టైల్ ఈత పోటీల్లో పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించారన్నారు. అస్సాంలోని గౌహతిలో ఈనెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగిన నేషనల్ ప్యారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో 200 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో వెండి పతకం, ఈనెల 22వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఈజిప్టు క్యారియో ఓపెన్ ఇంటర్నేషనల్ ప్యారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ ఈత పోటీలు జరగనున్నాయని, ఇందులో మన బళ్లారి విద్యార్థి గోపీచంద్ కూడా పాల్గొంటారని తెలిపిన ఆమె గోపీచంద్ నేషనల్ 400 మీటర్ల ఫ్రీస్టైల్ బంగారు పతకం, 200 మీటర్ల ఐఎం బంగారు పతకం, 100 మీటర్ల బ్యాక్ వెండి పతకం ఇప్పటివరకు సాధించారని వివరించారు.

సిద్ధరామయ్య బళ్లారి నుంచి పోటీ చేయాలి

- కరునాడు రక్షణ వేదిక డిమాండ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విజయనగరకరునాడు రక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణస్వామి

బళ్లారి, నవంబర్19, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీఎల్‌పీ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బళ్లారి నగర క్షేత్రం నుంచి పోటీ చేయాలని, ఇందుకు తమ రక్షణవేదిక అన్నివిధాలా మద్దతునిస్తుందని విజయనగరకరునాడు రక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణస్వామి తెలిపారు. జిల్లాధికారి కార్యాలయం ఆవరణలో పత్రికాభవన్‌లో శనివారంనాడు పత్రికాగోష్ఠిలో మాట్లాడిన ఆయన సిద్ధరామయ్య మరొకసారి సీఎంగా అధికారంలోకి రానున్నారని, ఈ నేపథ్యంలో బళ్లారి నగరవిధాన సభ క్షేత్రం నుంచి పోటీ చేస్తే ఆయన గెలుపుకు తమ వేదిక కార్యకర్తలు అహర్నిశలు కృషి చేస్తారని పేర్కొన్నారు. సిద్ధరామయ్య రాజకీయ జీవితంలో మొదటిసారిగా ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చేందుకు, కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీ పొందడానికి బళ్లారి వరకు జరిగిన పాదయాత్ర వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అందరికీ తెలిసిన విషయమని తెలిపారు. సిద్ధరామయ్య సీఎం అయిన తర్వాత బళ్లారి నగరం అభివృద్ధికి చాలినన్ని నిధులు మంజూరు చేశారని, కావునా మళ్లీ ఆయన సీఎంగా అధికారపగ్గాలు చేపట్టేందుకు, కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ వచ్చేందుకు వీలుగా బళ్లారి అసెంబ్లీ నియోజకవర్గం అన్నివిధాలుగా సురక్షితమైనదని, బళ్లారి క్షేత్రం నుంచే సిద్ధరామయ్య పోటీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. వి.మహేంద్ర, హనుమంతరాయ, నెట్టేకల్లప్ప, ఎర్రెప్ప, శివరామప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు 10 వార్డులో గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమం

రాయదుర్గం, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని 15వ వార్డు సచివాలయం పరిధజలోని ఇందిరమ్మ కాలనీ (షటిల్ కోర్ట్) నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమము ఆదివారం నిర్వహిస్తున్నట్లు రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్ తెలిపారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఈ కార్య క్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు తెలియజేసి బ్రౌజర్లను పంపిణీ చేపట్టడం జరుగుతుందని చైర్ పర్సన్ పోరాళ్ళ శిల్ప వైస్ చైర్మన్ల ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణ వార్డు సభ్యులు కోఆప్షన్ మెంబర్లు వార్డ్ ఇంచార్జ్‌ల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

షేక్షానుపల్లిలో కుట్టు మిషన్లు ఇస్తామని మోసం..!

-102 మంది 1,300 రూపాయల చొప్పున కట్టిన వైనం

-పోలీసులకు పిర్యాదు చేసిన బాధిత మహిళ భర్త

-పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు

ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త

టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు ఇస్తామని చెప్పి 102 మంది మహిళలు ఒక్కొక్కరి నుండి 1,300 రూపాయల వంతున వసూళు చేసుకొని మిషన్లు ఇవ్వకుండా డబ్బులు వెనక్కు చెల్లించకుండా మోసం చేశారంటూ మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామానికి చెందిన బాధిత మహిళ దూదేకుల అల్లంబి భర్త ఖాధర్‌బాషా శనివారం పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే... గ్రామంలో వ్యవసాయం ద్వారా తాను జీవిస్తున్నానని నా భార్య దూదేకుల అల్లంబి గ్రామంలో టైలరింగ్ పనిచేస్తూ గ్రామానికి చెందిన కురుబ భాగ్యమ్మ, బోయ త్రివేణిలతోపాటు దాదాపు 100 మందికి టైలరింగ్ నేర్పించిందన్నారు. నవంబర్ 15న మా గ్రామానికి ముష్టూరుకు చెందిన వడ్డే మహేష్ గుంతకల్లు గ్రామానికి చెందిన తులసిబాయ్‌ని గ్రామానికి తీసుకొచ్చి మా గ్రామంలో మహిళలలో సమావేశం పెట్టి ఆర్‌కేడీఓ (రూరల్ కింగ్‌డమ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ సంస్థ) 2021 సంస్థ ఉన్నదని తులసిబాయ్ సమావేశంలో చెప్పిందన్నారు. మీకు టైలరింగ్ నేర్పించి కుట్టు మిషన్ ఇస్తామని ఒక్కొక్క మహిళ అడ్వాన్స్‌కింద 1,300 రూపాయలు ఇవ్వాలని మిషన్ ఇచ్చే సమయంలో మరో 1,700 రూపాయల ఇవ్వాలని మాయమాటలు చెప్పిందన్నారు. దీంతో 102 మంది 1,32,000 రూపాయలు కట్టారన్నారు. టైలరింగ్ నేర్పించినందుకు 24,000 రూపాయలు ఇస్తామని ఆమె మాయమాటలు చెప్పిందన్నారు. తన భార్యతోపాటు మరికొందరు కలిసి తులసిబాయ్‌కు మిషన్ల గురించి అడగ్గా ఆమె తాడిపత్రికి చెందిన రాధకృష్ణకు నేను డబ్బులు ఇచ్చానని చెప్పిందన్నారు. ఎంత అడిగినా మా సొమ్ము ఇవ్వకుండా మాకు మోసం చేశారన్నారు. మాకు మోసం చేసిన వడ్డే మహేష్, తులసిబాయ్, రాధాకృష్ణపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవలే ఉరవకొండలో కొందరు మహిళ కుట్టుమిషన్లు ఇస్తామన్న మాయమాటలు నమ్మి మోసపోయి పోలీసులను ఆశ్రయించగా డబ్బు వసూళు చేసుకున్న వారు గడువుకోరి వారికి తిరిగి డబ్బులు చెల్లించిన విషయం తెలిసిందే. ఉరవకొండలో మహిళలను మోసం చేసిన వారే షేక్షానుపల్లిలోనూ అదే మోసానికి పాల్పడ్డారని తెలుస్తోంది. మండల వ్యాప్తంగా ఇలా ఎంత మంది మోసపోయారన్నది పోలీసుల సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది. కాగా షేక్షానుపల్లికు చెందిన ఖాధర్‌బాషా పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో మహాకరుణ శాకాహార ర్యాలీ

లోబ్ సాంగ్ రంపా పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో కొనసాగిన ర్యాలీ

ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని భూమిమీద రెండవదైన లోబ్‌సాంగ్ రంపా పిరమిడ్ ధ్యాన కేంద్రం 29వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో 'మహాకరుణ శాకాహార ర్యాలీ' కొనసాగింది. స్థానిక బీబీ జైనబ్బీ దర్గా ప్రాంతం నుండి శాకాహారులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో హోరెత్తిస్తూ ప్రధాన వీధుల్లో ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు ధ్యానులు మాట్లాడుతూ భూమిపై మానవుడు ఆరోగ్యమయ, ఆనందమయ, విజ్ఞానమయ జీవనాన్ని కొనసాగించాలంటే శాకాహారం మరియు ధ్యానంపట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సకల చరాచర జీవరాశుల పట్ల కరుణను కలిగి ఉండటం, కరుణ గూర్చి అందరికీ తెలియజేయడమే మనందరి తక్షణ కర్తవ్యం అన్నారు. అన్ని మతాలు అహింసనే బోధిస్తున్నాయని పేర్కొన్నారు. కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు, పండ్లరసాలలో మానవ శరీరానికి కావలసినన్ని ప్రోటీన్లు విటమిన్లు, కా్యలరీలు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉంటాయన్నారు. శాకాహారంవల్ల ఆరోగ్యానికి కాలసినన్ని క్షార రసాయనాలు సమృద్ధిగా లభిస్తాయని కాయగూరలు, ఆకుకూరల్లో విషపూరితమై అవశేషాలుగాని హార్మోన్లుగాని ఉండవన్నారు. ఫారమ్ కోళ్ళ పెంపకానికి, చేపలు, రొయ్యలు పెంపకానికి అనేక రకాల రసాయనాలు వాడతారన్నారు. మేక, కోడి, చేపను చంపేటపుడు అవి అత్యంత నిస్సహాయ స్థితిలో అధిక భయాందోళనకు గురవుతాయని వాటి రస్తమాంసాలు, అవయవాలు విషపూరితమవుతాయని వాటిని మానవుడు తిని అవే భయాలకు అనారోగ్యానికి గరవుతాడని వివరించారు.

మిరప పంటను పశువులకు వదిలేసిన రైతు

ఉరవకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో నల్లి తెగులు సోకిన మిరప పంటను రైతు మోదుపల్లి వేణుగోపాల్ పశువులకు వదిలేశాడు. ఎకరాకు దాదాపు 70వే రూపాయలు పెట్టుబడి పెట్టి 4.5 ఎకరాల్లో పంట సాగు చేయగా నెలన్నర రోజులు పంటకు నల్లి తెగులు సోకగా

సెలక్షన్‌కమిటీపై బిసిసిఐ వేటు

న్యూఢిల్లీ: టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరలేకపోవడంతో చేతన్‌శర్మ ఆధ్వర్యంలోని సెలక్షన్ కమిటీపై బిసిసిఐ వేటువేసింది. సీనియర్‌పురుషులజట్టు జాతీయ సెలక్టర్ల నియామకంకోసం బోర్డు దరఖాస్తులు ఆహ్వానించింది. నవంబరు 28వ తేదీవరకూ దరఖాస్తులు దాఖలుచేయవచ్చని బిసిసిఐ సూచించింది. సీనియర్ సెలక్షన్‌కమిటీ నాలుగేళ్లపాటు బాధ్యతలు నిర్వహించేలా బిసిసిఐ ఛాన్స్ ఇస్తుంది. అవసరం అనుకుంటే కమిటీ గడువును కూడా పొడిగిస్తుంది. కానీ ఈసారి మాత్రం గడువుకుముందే వారిని బాధ్యతల నుంచి తప్పించడం గమనార్హం.

బిసిసిఐ ఎజిఎం తర్వాత చేతన్‌శర్మను సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌పదవినుంచి తొలగిస్తారని అక్టోబరు 18న ఒక కథనం వచ్చింది. కానీ తొలగింపుపరంగా నలుగురుసభ్యుల సెలక్షన్‌కమిటీకి ఇంకా సమాచారం రాలేదు. కొత్త సెలక్షన్‌కమిటీ ఛైర్మన్ ఒక్కోఫార్మాట్‌లో కెప్టెన్‌ను ఎంపికచేయాల్సి ఉంటుంది. స్ప్లిట్‌కెప్టెన్సీ దిశగా బిసిసిఐ అడుగులువేస్తోందని తెలుస్తోంది ఒకే కెప్టెన్‌స్థానంలో ఇద్దరులేదా ముగ్గురు కెప్టెన్లు ఉంటారు. ఉత్తర ప్రాంతానికిచెందిన చేతన్‌శర్మ సెంట్రల్‌జోన్‌నుంచి హర్విందర్‌సింగ్, సౌత్‌జోన్‌నుంచి సునీల్‌జోషి, ఈస్ట్‌జోన్‌నుంచి దేబశిష్‌మహంతి సీనియర్‌జట్టు సెలక్టర్లుగా ఉన్నారు. జోషి, హర్విందర్ 2020 ఫిబ్రవరిలో జాతీయసెలక్టర్లుగా నియమితులయ్యారు. 2021 జనవరిలో నిర్వహించిన బిసిసిఐ వార్షిక సమావేశం తర్వాతచేతన్‌శర్మ సెక్షన్ కమిటీ ఛైర్మన్‌పదవిని చేపట్టారు. మహంతి, అబే కురువిల్ల సెలక్టర్లుగాచేరారు. ఈ ఏడాదిఫిబ్రవరిలో కురువిల్లా తప్పుకున్నాక వెస్ట్‌జోన్‌నుంచి ఎవ్వరూ లేరు. టి20 ప్రపంచకప్ ఓటమితో చేతన్‌శర్మపై ఒత్తిడిపెరిగింది. ఆతడి హయాంలోనే గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో భారత్ తొలిరౌండ్‌లో నిష్క్రమించింది. టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఓడింది.

చేతన్‌శర్మ సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా కొనసాగాలంటే భారత్ టి20 ప్రపంచకప్ గెలవడం మినహా మరోదారిలేదు. కానీ న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌పర్యటనలకోసం ఒకేసారి నాలుగుజట్లను ఎంపికచేయా లని ఆతడిని అడగడం అసాధారణం అని బిసిసిఐ వర్గాలుచెపుతున్నాయి. సరైన జట్టును ఎంపికచేయలేకపోవడం, ఏడాది లోనే ఎనిమిది మందికెప్టెన్లను నియమించడం, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ పట్టించుకోకపోవడం, గాయంకారణంగా 8 నెలలపాటు దూరంగా ఉన్న కెఎల్ రాహుల్‌ను టి20 ప్రపంచకప్‌కు ఎంపిక చేయడం, టీమిండియా వెంట ప్రతి టూర్‌కువెళ్లినా జట్టుకూర్పులో ఒకనిర్ణయా నికి రాలేకపోయినట్లు చేతనశర్మపై విమర్శలున్నాయి. 37 ఏళ్లశిఖర్‌ధావన్‌ను వచ్చే ఏడాది వన్డే వరల్డ్‌కప్‌కోసం సమాయత్తంచేస్తుండటం ఆతడి వయసును పరిశీలించకపోవడంకూడా చేతన్‌కు ప్రతిబంధకం అయింది. రెండు ప్రపంచకప్‌లకు సెలక్టర్లుగా ఉన్నా చేతన్‌శర్మ కమిటీ దేశవాళీక్రికెట్ ఐపిఎల్ క్రికెటర్లకు అవకాశాలు ఇవ్వలేదు. స్పెషలిస్టులను ఎంపికచేయలేకపోయింది. రెండు టి20 ప్రపంచకప్‌ల్లో భారత్ పదివికెట్ల తేడాతో ఓడింది. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు.

వన్డేలో టెస్ట్‌లో రోహిత్‌శర్మ కెప్టెన్‌గా ఉంటే 2024 టి20 ప్రపంచకప్‌కు హార్దిక్‌పాండ్య పొట్టిఫార్మాట్‌కెప్టెన్‌గా ఉంటాడని తెలుస్తోంది. 60 ఏళ్లలోపు వయసు ఉండి కనీసం ఏడు టెస్టులు లేదా 30 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు లేదా పది వన్డేలతోపాటు 20 ఫస్ట్‌క్లాస్‌మాచ్‌లు ఆడి ఉండాలని బిసిసిఐ అర్హతలు వెల్లడించింది. జనవరి 2023లో కొత్తప్యానెల్ ఏర్పడుతుందని అంచనా.

నేటినుంచి ఫిఫా అంతర్జాతీయ పోటీలు

దోహా: ఫుట్‌బాల్ అభిమానులకోసం సాకర్‌పండుగవచ్చేసింది. ఖతార్ వేదికగా ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్ పోటీలు ప్రారంభం అవుతున్నాయి. 20నుంచి డిసెంబరు 18వరకూ ఫుట్‌బాల్‌ప్రపంచకప్ ఖతార్‌లోనే జరుగుతుంది. క్రికెట్‌లో 16 జట్లు పాల్గొంటుంటే ఫుట్‌బాల్ పోటీల్లో అందుకు రెట్టింపు 32జట్లు పోటీపడుతున్నాయి. ఫుట్‌బాల్ చరిత్రలోనే ఖతార్ తొలిసారి ఆతిథ్యం ఇస్తోంది. 20న జరిగే తొలిమ్యాచ్‌లో ఈక్వెడార్‌తో ఆతిథ్య ఖతార్‌జట్టు తలపడుతోంది. ఫుట్‌బాల్‌పోటీల్లో ఖతార్‌కు ఇదే మొదటిసారి.

ఆతిథ్యహోదాలో ఖతార్ ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. మొత్తంగా ఏడు అత్యాధునిక స్టేడియాలను ఖతార్‌నిర్మించింది. గత ఏడాదియూరోకప్ ఛాంపియన్‌గా నిలిచిన ఇటలీ ఈ ప్రపంచకప్‌కు అర్హత సాధించలేకపోయింది. 32 జట్లను గ్రూప్‌నకు నాలుగుజట్ల చొప్పున ఎనిమిది గ్రూపులుగా విభజించారు. మొదట లీగ్‌దశ జరుగుతుంది. ప్రతిగ్రూపులో ఉన్న ప్రతిజట్టు గ్రూపులోని ఇతర మూడుజట్లతో ఒక్కోమ్యాచ్ ఆడుతుంది. లీగ్‌ముగిసాక ప్రతిగ్రూప్‌లోను టాప్2లో నిలిచిన రెండుజట్లు ప్రీక్వార్టర్స్‌కు అర్హతసాధి స్తాయి. అంటే 16 జట్లు నాకౌట్‌దశకు చేరతాయి.

అక్కడినుంచి ప్రతిజట్టుకు రెండో ఛాన్స్ ఉండదు. గెలిచిన జట్టు ముందుకు. ఓడినజట్టు ఇంటికి అన్న తీరున టోర్నీ ఉంటుంది. 16 జట్లమధ్య ప్రీక్వార్టర్స్ ఎనిమిది మ్యాచ్ లుంటాయి. గెలిచిన నాలుగుజట్లు సెమీస్‌కు వెళతాయి. సెమీస్‌లో గెలిచిన జట్లు ఫైనల్‌కు వెళతాయి. ఫైనల్స్‌లో ఓడిన రెండుజట్లమధ్య మూడోస్థానంకోసం మ్యాచ్ ఉంటుంది. ఇక ఫైనల్ డిసెంబరు 18న జరుగుతుంది. తొలిమ్యాచ్ భారత్ కాలమానం ప్రకారం రాత్రి 9.30కి ప్రారంభం అవుతుంది. ప్రతిరోజు మూడు లేదా నాలుగు మ్యాచ్‌ల చొప్పున జరుగుతాయి.

సన్‌రైజర్స్‌కు కెప్టెన్ ఎవరు!

ముంబయి: ఐపిఎల్ 2023కి సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ కెప్టెన్ కేన్ విలియమ్సన్‌ను రిలీజ్‌చేసింది. విలియమ్సన్‌కోసం గత సీజన్‌లో వార్నర్‌ణు వదిలేసిన ఆరెంజ్ ఆర్మీ ఇపుడు కేన్‌మామను కూడా వదిలేసింది. వచ్చే సీజన్‌లో ఎవరు కెప్టెన్ అవుతారన్న అంశంపై ఇపుడు ఉత్కంఠ రేకెత్తిస్తోంది. సన్‌రైజర్స్ జట్టులో మార్‌క్రమ్, భువనేశ్వర్‌కుమార్‌లకు మాత్రమే కెప్టెన్‌గా ఉండే ఛాన్స్ ఉంది. మార్‌క్రమ్ గతంలో సఫారీ కెప్టెన్‌గా వ్యవహరిస్తే భువనేశ్వర్ గతంలో వార్నర్ గైర్హాజరీలో సన్‌రైజర్స్‌కు నాయకత్వం వహించాడు. గతంలో వేలానికి ముందు రూ.14 కోట్లకు విలియమ్సన్‌ను రిటైన్‌చేసుకున్న సన్‌రైజర్స్ ఈసారి వేలానికిముందు ఆతడిని రిలీజ్‌చేసినా వేలంలో ఆతడిని తిరిగి దక్కించుకునే ఛాన్స్‌లేక పోలేదు. మిగిలినజట్లు పోటీ పడినా విలియ మ్సన్‌ను 10 కోట్లకు ఆరెంజ్ ఆర్మీ దక్కించుకో వచ్చు. అలాచేయడంవల్ల మేనేజ్‌మెంట్‌కు నాలుగు కోట్లు ఆదా అవుతాయి. ఇక సన్‌రైజర్స్‌కు కెప్టెన్ సత్తా ఉన్నోడు శ్రీలంక కెప్టెన్ దసున్‌షనక. బలమైన జట్టుకాక పోయినా శ్రీలంకను ఈ ఏడాది ఆసియకప్ విజేతగా షనక నిలిపాడు. పేస్‌బౌలింగ్ ఆల్‌రౌండర్‌గాను షనకకకు మంచి రికార్డు ఉంది. కెప్టెన్సీ ఇస్తే దీర్ఘకాలం ఆతడినే కొనసాగించే ఛాన్స్ ఉంది. టి20ల అండర్‌రేటెడ్ ఆల్‌రౌండర్లలో జేసన్ హోల్డర్‌ఒకడు. గతసీజన్‌లో ఎల్‌ఎస్‌జి తరపన 12 మ్యాచ్‌లు ఆడిన హోల్డర్ 14వికెట్లుతీసాడు. గతంలో సన్‌రైజర్స్ తరపునాడి హోల్డర్ టీమ్ విజయంలో కీలకపాత్రపోషించాడు. ఆరెంజ్ ఆర్మీతరపున 16 మ్యాచ్‌ల్లో 167 పరుగులుచేయడంతో పాటు 31 వికెట్లుతీసాడు. విలియమ్సన్ వద్దనుకుంటే మయాంక్ అగర్వాల్‌వైపు చూసేఛాన్స్ ఉంది. గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు ఆతడే కెప్టెన్. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌వైపు సన్‌రైజర్స్ చూస్తోంది. భారీ మొత్తంలో నగదు ఉండటంతో బెన్‌స్టోక్స్‌ను ఆరెంజ్ ఆర్మీ వేలంలో దక్కించుకునే అవకాశం లేకపోలేదు. బెన్‌స్టోక్స్‌వస్తే కెప్టెన్సీ పగ్గాలు ఇస్తుందని అంచనా.

రెండో మ్యాచ్‌కూ తప్పని వరుణుడి గండం

మౌంట్ మాంగనూయిలో భారీ వర్షాలు

వెల్లింగ్టన్: టీమిండియాతోజరగాల్సి నన్యూజిలాండ్ తొలి టి20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయినసంగతి తెలిసిందే. ఇక సిరీస్‌లోభాగంగా ఆదివారం న్యూజి లాండ్‌తో జరిగే రెండో వన్డేలో తలపడేందుకు టీమిండియా సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని భారత జట్టు శనివారం మౌంట్ మంగనూయ్‌లో ప్రవేశించింది. అక్కడకు చేరుకున్న టీమిండియాకు అక్కడి సాంప్రదాయ మావోరి పౌహిరి స్వాగతం లభించింది. స్వాగత వేడుకలో డ్యాన్స్, గానం, హాంగీభాగంగా ఉంటాయి. సాధారణంగా అతిథులను ఆహ్వానించేసమయంలో వీటిని ఉపయోగిస్తారు. ఇందుకు సంబంధించిన విడియోను టీమిండియా వెటరన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌సోషల్‌మీడియాలో షేర్‌చేసాడు. దీనితో ఈ విడియోసోషల్‌మీడియాలో వైరల్ అయింది. రెండో టి20కి కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. గత రెండురోజులుగా మౌంట్ మాంగనూయ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక రెండో టి20 మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం అవుతుంది. తొలి టి20 జర్కపోవడంతో రెండో టి20లో జట్టుమార్పులు కష్టంగా ఉంది. టాస్‌లేకుండానే తొలిమ్యాచ్ రద్దయింది. ఈనేపథ్యంలోనే తొలిమ్యాచ్ జట్టుతోనే రెండో మ్యాచ్‌కు ఆడేఛాన్స్ ఉంది. ఇదేజరిగితే వికెట్‌కీపర్ సంజూశాంసన్, పేసర్ ఉమ్రాన్ మాలిక్‌కు మళ్లీ నిరాశతప్పదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.